NEWS PAPER REGISTERED
FILE COPY

స్థాపితము 1925 రిజిస్టర్ నెం ఎ. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 86 : : హైదరాబాద్, మంగళవారం 4 - 4 - 1961 : : 4 పేజీలు: 7 నయాపైసలు

బిహార్ మంత్రివర్గం విస్తరణ

పాట్నా, ఏప్రిల్ 3

బిహార్ ముఖ్యమంత్రి శ్రీ పంకజ్ కుమార్ పటేల్ బిహార్ గవర్నర్ ఇద్దరు సమంత్రులను, 8మంది ఉపమంత్రులను, 11మంది పార్లమెంటరీ కార్యదర్శులను నేడు నియమించారు. [illegible] బిహార్ మంత్రివర్గ సభ్యులసంఖ్య 9 అయింది. ఉపమంత్రులసంఖ్య 14. పార్లమెంటరీ కార్యదర్శులు మాత్రం కొత్తగా వచ్చారు. రేపు [illegible] ప్రమాణ స్వీకారం రాజ్భవన్ లో జరుగుతుంది.

కాశ్మీర్ భవిష్యత్తు : ఆందోళనలేదు

వారణాసి, ఏప్రిల్ 3: కాశ్మీర్ ప్రజలు 40 లక్షలమంది కాశ్మీర్ భవిష్యత్తుగురించి ఏమీ ఆందోళన చెందడంలేదనీ యీవరకే వారు నిర్ణయం తీసుకొన్నారనీ అన్నయాన్ని ఎవరూ మార్చజాలరనీ కాశ్మీర్ ప్రధాని బక్షీగులాంమహమ్మద్ యిక్కడొక పాఠశాలలో ప్రసంగిస్తూ అన్నాడు.

జమ్ములో ప్రజాపరిషత్తు వార్షికసమావేశంలో జరసంఘకార్యదర్శి శ్రీ అటల్ బిహారీ బాజ్‌పాయ్ మాట్లాడుతూ చైనాతో న్యాయవాణిజ్య సంబంధాల్ని ఇండియా త్రెంచుకోవాలని కోరారు. మనదేశాన్నే పరాయిదేశ మాక్రమించి కూచుంటే శాసనవిధానం ఎలాఘటిస్తుందని ఆతడు ప్రశ్నించారు.

"సాహసించనంతమాత్రానమనంసన్నద్ధంగా లేమనుకోరాదు"

జలహాళ్లిలోని ఐ. ఎ. ఎఫ్. గ్రౌండ్ ట్రేనింగ్ పాఠశాలలో ఇండోనీషియా ఏర్‌ఫోర్స్‌కు చెందిన వారు వైర్లెస్ టెలిగ్రఫీలో శిక్షణ పొందుతున్న దృశ్యం.

చైనాపట్ల భారత విధానంపై ప్రధాని స్పష్టీకరణ

నేపాల్- ఇండియాలీనీకరణకు రహస్య ఒప్పందం జరిగిందన్న ఆరోపణల ఖండన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3

చైనాకు వ్యతిరేకంగా భారతదేశం ఎట్టి సాహస కృత్యాలను తల పెట్టకున్నప్పటికీ ఎట్టి చర్య నైనా ఆదుకొనుటకు అది సర్వ సన్నద్ధంగా యుండనే నేడు లోకసభలో ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ప్రకటించారు.

శ్రీ నెహ్రూ విదేశీయాంగ మంత్రిత్వ బడ్జెట్ పద్దులపై చర్చను ముగిస్తూ తాను పిరికితనం కలిగియున్నట్లు చేయబడిన విమర్శలను ఖండించారు.

"మీరు నన్ను హిమాలయా పర్వతాల ఆవలికి సైన్యమును నడపమని కోరితే అది విజ్ఞతతో కూడిన కోరికా కాదని నేనుభావిస్తానని శ్రీ నెహ్రూ అన్నారు. దానికి బదులుగా తీసుకోబడనున్న యితర చర్యలనుగూర్చి ప్రస్తావిస్తూ ప్రభుత్వం కొన్ని చర్యలను తీసుకొంటూ భవిష్యత్తుకై ఆయత్తపడుచున్నదని ఆయన తెలిపారు.

ఆచార్యకృపలానీ (స్వ) బాజ్‌పాయ్ (ప్ర. సో.) చర్చాసందర్భమున మొదట భారతదేశ చైనావిధానాన్ని తీవ్రంగా విమర్శించారు.

చైనీయులు 12,000 చదరపుమైళ్ల భారతభూభాగాన్ని దురాక్రమణ చేయుట చరిత్రలో కనీవినీ యెరుగని వింతసంఘటన అని, ఏప్రజాస్వామిక దేశమైనా అంతటి భూభాగాన్ని కోల్పోయిన ప్రభుత్వాన్ని యింకా అధికారంలోనుంచునని తానునుకొనుట లేదని ఆచార్యకృపలానీ అన్నారు.

ప్రధాని శ్రీ నెహ్రూ 75 నిమిషాలపాటు చర్చకు జవాబు నిచ్చిన విదవ అన్ని కోతతీర్మానాలను తోసివేస్తూ సభ బడ్జెటు పద్దులను ఆమోదించింది.

నేపాల్ వ్యవహారం

శ్రీ బి.పి. కోయిరాలా నేపాల్ ప్రధానిగానున్నపుడు భారత, నేపాల్ దేశాలమధ్య ఒకవిధమైన రహస్య ఒడంబడిక కుదిరిందను విషయం నిరాధారమైనదని శ్రీ నెహ్రూ చెప్పారు. శ్రీ కోయిరాలా నేపాల్‌ను భారతదేశంతో సంలీనం చేయాలని కాంక్షించినట్లు కొన్నిఅపోహలున్నాయి. ఇవన్నీ అట్టి అపోహలను దృష్టిలోనుంచుకొని నెహ్రూ యీవిధంగా చెప్పియుంటారు.

ఇది ఎవరూ ఎప్పుడూ అనుకొని, ఆలోచించని విషయమనీ, యిట్టి సంలీనం కాంక్షించబడలేదని, నేపాల్‌లో యీ మధ్య మార్పుకలిగినపుడు తాను మిక్కిలి అసంతృప్తి కనబరచానని. అంతకుతప్ప నేపాల్ అంతరంగిక విషయాలలో జోక్యం కలిగించుకొనుట మనకు ఉచితం కాదని శ్రీ నెహ్రూ చెప్పారు.

నేపాల్‌లో మనం ఏమాత్రమూ కల్పించుకోలేదు. అచట మనము చేయుచున్న పనులు, నిర్వహించుచున్న అభివృద్ధి కార్యక్రమాలు యథావిధిగా కొనసాగించుటకు తల పెట్టాం. కాని శ్రీ కోయిరాలా లాంటి వ్యక్తి నిరాహారదీక్ష బూనాడని, రోజూ అతని ఆరోగ్యం క్షీణిస్తున్నదని వార్తలందుటతో మనకు బాధగా యుంది. అట్టి గొప్పవిషయాలు జరిగినపుడు మనకు బాధపడు స్వభావముంది కనుక బాధపడుచున్నాం. మనబాధ కొంతవరకు వ్యక్తిగతంగా కూడా యుంది. కారణం శ్రీ కోయిరాలా స్వాతంత్ర్య పోరాటంలోమన సహచరుడుగా యుండేవాడు.

ఈ సందర్భంలో శ్రీ నెహ్రూ శ్రీ కొయిరాలా నేడు నిరాహారదీక్షను విరమించినట్లు వార్తచేరిందని కూడా వ్రకటించారు.

లాలోస్ - కాంగో

లావోస్ విషయం ప్రస్తావించి త్వరలో ఏదో ఒక విధంగా యుద్ధ విరమణ జరగగలదని తాను భావిస్తున్నానని, అచటి విషమ పరిస్థితులను తుదముట్టించుటకు వర్యవేక్షకసంఘం, సమావేశ అంతర్జాతీయ సమావేశములుకూడ నేర్పాటు కాగల అవకాశాలున్నవని శ్రీ నెహ్రూ తెలిపారు.

భారతదేశ సైన్యమును కాంగోకు పంపుటను ఆచార్య కృపలానీ నిశితంగా విమర్శించారు. ప్రభుత్వ ఉద్దేశమేదయినా అల్లకల్లోలిత ప్రాంతమయిన కాంగోకు వెళ్ళిన భారత సేనలు సంతోషప్రదం కాని కార్యతను నిర్వహించవలసి యున్నందున తమకుగాని, తమ దేశమునకు గాని గొప్ప ప్రతిష్టను సంపాదించలేవని శ్రీ కృపలానీ అన్నారు.

ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థిస్తూ భారతదేశమే సేవల సంపకున్నచో అంతర్జాతీయ సమితికే భంగం కలిగే ప్రమాదముండినదని, విశాల దృక్పథంతో యోచించి ప్రభుత్వము నిర్ణయాని కొచ్చినదని, సమితి తీర్మానమును బలపరిచినందుకు కార్యతను స్వీకరించుట భారతదేశమునకు తప్పని సరి అయిందని శ్రీ నెహ్రూ చెప్పారు.

పార్లమెంటును సంప్రదించకుండా భారత సేనలను కాంగో కంపుటకు ప్రభుత్వమునకు రాజ్యాంగరీత్యా కల అధికారమేమని ఆచార్యకృ ప్రశ్నించారు.

యుద్ధమును ప్రకటించుట కూడ ప్రభుత్వమునకు అధికారముంది. సమితిలో కుదుర్చుకున్న ఒడంబడిక ప్రకారము భారత సేనలను కాంగోకు అంపుటలో రాజ్యాంగరీత్యా ఆటంకాలేవీ లేవు. అట్టి విషయాలలో సత్సంప్రదాయాలను నెలకొల్పు నిమిత్తం రాజ్యాంగరీత్యా ఆటంకం కల్పించుట ఉచితంకాదని శ్రీ నెహ్రూ అన్నారు.

ఢిల్లీలో గూఢచారి చర్యలందు పాల్గొన్న విదేశీ సంస్థలయొక్క పేర్లను తెలుపుటకు శ్రీ నెహ్రూ నిరాకరించారు ఆ దేశాలతో భారత దేశమునకు మంచి సంబంధాలున్నందున వాటి పేర్లను బహిరంగం చేయుటవల్ల ఒరిగే లాభమేమీ లేదన్నారాయన.

నెహ్రూ-మార్విన్ చర్చలు

అంతర్జాతీయ వ్యవహారాలపై

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3

ఫ్రెంచి విదేశాంగమంత్రి కేవీ డిమర్విల్ యీవేళ మధ్యాహ్నం భోజనానంతరం ప్రధానినెహ్రూతో 60 నిమిషాలు చర్చించారు. ఇరువురూ లావోస్, అల్జీరియా, కాంగో సమస్యలు చర్చించినట్లు తెలుస్తున్నది.

భారతదేశంలోని యితర ఫ్రెంచి భూభాగాలు పుదుచ్చేరి ప్రాంతాల న్యాయసమ్మత లీనీకరణను గురించి కూడా ఇరువురూ చర్చించారట.

మోతీలాల్ నెహ్రూ శతాబ్ద్యుత్సవ నిధి

ప్రజలు ఉదారంగా విరాళాలివ్వాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి

హైదరాబాదు, ఏప్రిల్ 3

మోతీలాల్ నెహ్రూ శతాబ్ద్యుత్సవాల నిధికై ప్రజలు ఉదారంగా విరాళాలివ్వాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఉత్సవాల నిర్వహణ సంఘాధ్యక్షులగు శ్రీ డి. సంజీవయ్య ఒక విజ్ఞప్తి చేశారు:

రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ పోషకత్వమున కీ శే. మోతీలాల్ నెహ్రూ శతాబ్ద్యుత్సవాలు జరుపుటకు నిర్ణయింపబడినదని, యీ విషయమై డా॥ రాధాకృష్ణన్ అధ్యక్షతన. కీ.శే. శ్రీ జి. బి. పంత్ ఉపాధ్యక్షతన ఒక సంఘం యేర్పాటైందని, కేంద్రములో యేర్పాటైన యీ సంఘం రాష్ట్రాలందు రాష్ట్ర కమిటీలు యేర్పాటుచేసి నిధులను సేకరించి ఉత్సవాలు జరుపాలని కోరిందని, యీ కోరికను పురస్కరించుకొని శ్రీ సంజీవయ్య అన్ని పార్టీలకు, వృత్తులకు చెందినవారిని తమతో సహకరించవలసినదిగా ఆ విజ్ఞప్తిలో వుంది.

శ్రీ సంజీవయ్య అధ్యక్షతన ముగ్గురు ఉపాధ్యక్షులు శ్రీ పళ్ళంరాజు, యువరాజు ముక్త్రంజా, శ్రీ కె.వి. రంగారెడ్డిగారలతో ఒక సంఘం యేర్పాటు చేయబడింది. నిధుల సేకరణకు ఒకటి. ఉత్సవ సన్నాహాలు చేయుటకు వేరొకటి. ఉప సంఘాలు కూడ యేర్పాటు చేయబడినవి.

మోతీలాల్ నెహ్రూ దేశసేవకై చేసిన త్యాగాలను పేర్కొంటూ భారత జాతీయోద్యమ అత్యవసర పరిస్థితి జాతీయోద్యమకు దోహదం చేయువారికి కేంద్రసంఘం బహుమతులను ప్రకటించిందని, యీవిషయంలో కృషిచేయువారికి ఉచిత వేతనాలు కూడ యివ్వబడునని, సేకరించబడు నిధి జాతీయ నిర్మాణ కార్యక్రమాలకు వెచ్చింపబడునని శ్రీ సంజీవయ్య తమ విజ్ఞప్తిలో వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఉదారంగా విరాళాలను తరకుగాని, ముగ్గురు ఉపాధ్యక్షులకుగాని ఏప్రిల్ 25లోగా అందాలని, అందుకు తాను, శతాబ్ద్యుత్సవాల సంఘం యెంతో సంతోషించగలమని శ్రీ సంజీవయ్య పేర్కొన్నారు.

కరంట్ షాక్ వల్ల ఒక వ్యక్తి దుర్మరణం

హైదరాబాదు, ఏప్రిల్ 3

మహిరాబాదులో గల ఎమ్. ఎస్. మిల్లులో నేటి సాయంత్రం 6-45 గంటలకు చంద్రయ్య (30) అను వ్యక్తి కరంట్ షాక్ వల్ల మరణించాడు. మిల్లు పనిచేయు సందర్భమున బల్బు కాలిపోయి పనికి ఆటంకము కలుగగా వేరొక బల్బును పెట్టబోయి యీ దుర్ఘటనకు గురి అయినాడని తెలియుచున్నది.

ప్రత్యేకపోలీసుశాఖ పెట్టిన కేసులు

విచారణకు ప్రత్యేక న్యాయమూర్తుల ఏర్పాటు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3

ప్రత్యేక పోలీసుశాఖ దర్యాప్తు జరిపి పెట్టే కేసుల విచారణకు దాదాపుగా అన్ని రాష్ట్రాలు పూర్తికాలపు న్యాయమూర్తులను మెజిస్ట్రేటులను నియమించాయి.

కిందటి మూడేళ్ళలోనూ ప్రత్యేక పోలీసు శాఖ పెట్టిన కేసులలో ముద్దాయిలు దోషులను నిర్ణయించిన సందర్భాలు ఎక్కువైనాయి. సగటున నేరారోపణ జరిగిన ప్రతి వంద మంది ఉద్యోగులలోనూ కొమ్మిది మంది దోషులని నిర్ధారణ చేయబడింది. అట్టి కేసులు కిందటేడు 79 శాతం, 1959 లో 81.9 శాతం, 1958 లో 80.8 శాతం, 1957 లో 64.7 శాతం, 1956 లో 61.8 శాతం. ప్రత్యేక పోలీసుశాఖ 1960వ సంవత్సరపు నివేదికలో పై సమాచారం తెలియజేయబడింది.

ఎగుమతి దిగుమతులకు సంబంధించిన మోసాలు, కొంగవ్రతాలు, సృష్టించడంవంటి నేరాలు 16 క్రిందటి సంవత్సరంనుంచి దర్యాప్తు జరగకుండా మిగిలివున్నాయి. ఈ సంవత్సరంలో మరో 70 కేసులు కొత్తవి వచ్చాయి వీటిలో 19 కేసులు విచారణకు పంపబడ్డాయి. 43 కేసులు ప్రభుత్వ శాఖలకు చర్యతీసుకునే నిమిత్తం పంపబడ్డాయి. 9 కేసులు సాక్ష్యాలేనందున ఎత్తివేయబడ్డాయి. 86 సంస్థలు కొంగవ్రతాలు సృష్టించి లేక అబద్ధ సమాచారం చెప్పి సుమారు రు. 87 లక్షల విలువగల 63 లైసెన్సులను సంపాదించాయి. మరో 88 సంస్థలు 178 లైసెన్సులను అక్రమ వినియోగం చేశాయి. 83 సంస్థలు జాబితానుంచి తొలగించబడ్డాయి. 1960 వసంవత్సరంలో ప్రాసిక్యూట్ చేయబడిన ప్రభుత్వోద్యోగుల సంఖ్య 270 కాగా అందులో 10 గురు గెజిటెడు ఉద్యోగులు. అంతకు ముందు సంవత్సరాలలో పెండింగులోవున్నవి కలుపుకుని 45 గెజిటెడు ఉద్యోగులు, 6032 మంది నాన్ గెజిటెడు ఉద్యోగులకు సంబంధించిన కేసులు న్యాయస్థానంలో విచారణదశలో వున్నాయి.

సమీక్షా సంవత్సరంలో 864 మంది గెజిటెడు ఉద్యోగులతో సహా 2158 మంది ప్రభుత్వ ఉద్యోగులపైగల కేసులు విచారించబడ్డాయి. 261 మంది ప్రభుత్వోద్యోగులు విచారణకు పంపబడారు; 958 మంది ఆయా ప్రభుత్వ శాఖల చర్యలకుపంపబడ్డారు. 14మంది పైగల కేసులు శాఖా పరిష్కారమయినాయి. సాక్ష్యంలేనందున 171 మంది ప్రభుత్వోద్యోగులపైగల కేసులు ఉపసంహరించుకోబడ్డాయి.

1960లో వచ్చిన కొత్త కేసులలో 172 మంది గెజిటెడు ఉద్యోగులకు గెజిటెడు ప్రతిపత్తి అనుభవిస్తున్న 23 మంది ప్రభుత్వోద్యోగులకు సంబంధమున్నది. అండర్ సెక్రెటరీ హోదాకు దిగువ హోదాగలవారు 5 గురు, ఎగ్జిక్యూటివు ఇంజినీర్లు పైహోదాగల ఉద్యోగులు 23, ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు దిగువ హోదాగలవారు, మిలటరీ కమిషన్డ్ ఆఫీసర్లు 26, డైరెక్టర్లు, డిప్యూటీ డైరెక్టర్లు 15, ఎగుమతి దిగుమతుల కంట్రోలర్లు ఇనుము ఉక్కు కంట్రోలర్లు ఆదాయపు పన్ను ఉద్యోగులు 4, ఎక్సైజు కస్టమ్సుశాఖ ఆఫీసర్లు 5, మొదటి తరగతి ఉద్యోగులు 21, రెండవతరగతి ఉద్యోగులు 39, 1960లో ప్రత్యేక పోలీసుశాఖకు వచ్చిన ఫిర్యాదులలో పత్రికా రెంటలో ఒకటి ఆకాశరామన్న పేరుతో లేక మారుపేర్లతో వచ్చినవే పరిష్కారం కావలసిన ఫిర్యాదులు 1759. అందులో 279 అబద్ధపు ఫిర్యాదులు.

ఢిల్లీనియోజక వర్గం నుండి లోకసభకు జనసంఘ విజయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3

న్యూఢిల్లీ నియోజకవర్గంనుండి లోక్‌సభకు జరిగిన ఉపఎన్నికలో జనసంఘ అభ్యర్థి ప్రొఫెసర్ బాల్‌రాజ్ మధోక్ ఎన్నికైనట్లు నేడు ప్రకటింపబడింది. ప్రొఫెసర్ మధోక్ 9,591 ఓట్లు అధిక్యతతో తన ప్రత్యర్థి రాజాఅంగ్ బహద్దర్‌సింగ్ (కాంగ్రెస్)ను ఓడించారు. ప్రొఫెసర్ మధోక్ 247,184 ఓట్లు సంపాదించారు. వారి ప్రత్యర్థికి 87,303 ఓట్లు మాత్రమే లభించాయి. పోటీచేసిన యితరులు నలుగురు:

శ్రీమతి మన్‌మోహన్ సెగల్ (స్వ). శ్రీ హరిలాల్ పక్సేనా (హిందూమహాసభ) శ్రీ ఓంప్రకాశ్ గుప్త (స్వ). శ్రీ ప్రకాశ్ కాపు డిపాజిట్లు కోల్పోయారు.

మొత్తము 1,02,479 ఓట్లు పోల్ కాగా అందు 1,835 ఓట్లు చెల్లలేదని ప్రకటించబడింది.

బ్రిటన్ ప్రతిపాదనలకు రష్యా సమాధానం

హెరాల్డు మాక్మిలన్ సంతృప్తి

కింగ్స్‌టన్, జమైకా, ఏప్రిల్ 3

లావోస్ విషయమై బ్రిటన్ చేసిన ప్రతిపాదనలకు రష్యా యిచ్చిన సమాధానంతనకు, సీటో దేశాలకు సంతృప్తి కలిగించిందని వెస్టుఇండీస్‌లో 10 రోజుల పర్యటన ముగించుకొన్న తర్వాత నేడిచట ఒక విలేకరుల సమావేశంలో మాట్లాడుచు బ్రిటన్ ప్రధాని హెరాల్డు మాక్మిలన్ అన్నారు.

లావోస్ సమస్యా పరిష్కారము వల్ల ప్రాక్పశ్చిమ దేశాల సంబంధాలలో అభివృద్ధి కలుగగలదని ఆశపడుదా? అని ప్రశ్నించగా పరిష్కరింపబడు విషయమైనా ఒకవిధంగా లాభదాయకమేనని మాక్మిలన్ ప్రత్యుత్తరించారు.

"ప్రాక్పశ్చిమ దేశాల సంబంధాలను మెరుగుపరచుటకు నేను చేయుజాలినపని చేశాను లావోస్‌లో అశాంతి సద్యంగా జరిగితే అదంతా మంచికే కాగలదు" అని కూడ మాక్మిలన్ చెప్పారు.

మేనెలలో హైదరాబాదులో నిర్వహింప సన్నాహాలు

హైదరాబాద్, ఏప్రిల్ 3

అఖిలభారత యువజన సమాఖ్య ద్వితీయ సరస్సు 19వ మే 19 నుండి 21 వరకు హైదరాబాదు నగరములో నిర్వహింపబడును.

దేశమునలుమూలలనుండి దాదాపు 500 మంది ప్రతినిధులు ఈ సరస్సులో పాల్గొంటారు. ప్రపంచ డెమోక్రటిక్ యువజన సమాఖ్య, తూర్పు యూరోపు దేశాలు ఇండోనీషియా, పాకిస్తాన్, సిలోన్, బర్మా, ఇరాక్, సియాం, చైనా, జపాన్, మలాగిని, అల్జీరియా, క్యూబా ప్రతినిధులు కూడ యిందుపాల్గొంటారు. దేశమందలి యితర యువక సంఘాలు, తదితర ప్రజాస్వామ్యవర్గాలకు చెందిన వారిని కూడ ఆహ్వానించనున్నట్లు తెలియుచున్నది.

హైదరాబాద్ బ్రాంచ్ ఆఫ్ డెమోక్రాటిక్ యూత్ సర్వసభ్య సమావేశము శ్రీ ఎన్. వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిన్న ఇచట జరిగినప్పుడు సరస్సు సన్నాహాలను గురించి చర్చించింది. సరస్సును విజయవంతంగా నిర్వహించుటకు ఆంధ్రప్రదేశ్ యువజన సమాఖ్య అధ్యక్షులు శ్రీ టి. సత్యనారాయణ్ అధ్యక్షతన, కొందరు ప్రముఖులతో కూడిన ఒక ఆహ్వానసంఘం కూడ యేర్పాటు చేయబడినది.

లావోస్ సమస్య :-

రష్యా సమాధానానికి లావోస్ ప్రభుత్వ అంగీకారం

రక్షణమంత్రి వోసలాన్ ప్రకటన

విజయంచేన్, ఏప్రిల్ 3

లావోస్ సమస్య పరిష్కారానికి బ్రిటన్ చేసిన ప్రతిపాదనలకు రష్యా ఇచ్చిన సమాధానం తన ప్రభుత్వానికి అంగీకార యోగ్యంగానే వున్నదని లావోస్ రక్షణ మంత్రి జనరల్ ఫౌమివోవాన్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

జనరల్ వో సవాన్‌లువాంగ్ ప్రభాంగ్ వెళ్ళి లావోస్‌రాజు సవాంగ్‌రాజు తర్వాతో సంప్రదించి తిరిగివచ్చారు. ఆయన మాట్లాడుతూ "సోవియట్ ప్రతిపాదనలు మాదృక్పథంతో ఏకీభవిస్తున్నాయి. నిజానికివి మాఅభిప్రాయాలనే వక్తపరిచాయని చెప్పవచ్చు" అన్నారు.

యుద్ధాన్ని అంతమొందించడానికి మార్గాంతరాన్ని గురించి అడగగా లావోస్ యుద్ధాన్ని అంతమొందించడానికి ఇక్కడనుండి విదేశీ సైన్యాలను ఉపసంహరించడానికి సంబంధములేదు. ఉత్తర విజయంచేన్ దళాల ఉపసంహరణ జరిగిన వెంటనే ఇక్కడ యుద్ధం అంతం కాగలదని ఇటీవలివచ్చారు.

సహచరులతో డీన్‌రస్క్ సంప్రదింపులు

వాషింగ్టన్, ఏప్రిల్ 3

అమెరికా విదేశాంగ మంత్రి డీన్ రస్క్ నిన్న తనప్రధాన సహాయకులను కలుసుకొని లావోస్ సమస్యపై సంప్రదింపులు జరిపారు.

రష్యా సమాధానాన్ని మరింత జాగ్రత్తగా పరిశీలించడానికే యీ సమావేశం జరిగిందని భావిస్తున్నారు.

రష్యాలోని దౌత్య వర్గాల భావాలు

మాస్కో, ఏప్రిల్ 3

సోవియట్ యూనియన్ సమాధానం "ప్రోత్సాహకరంగాను, సముచితంగాను" వున్నదని రష్యాలోని దౌత్యవర్గాలు వ్యాఖ్యానించాయి. కాని లావోస్‌లో ఏర్పాటయ్యే ప్రభుత్వ స్వరూపంపై ఒక ఒప్పందం కుదిరితే తప్ప ఈ సమస్య పరిష్కారం కాజాలదని వీరు పేర్కొన్నారు.

లావోస్‌లో ఇటీవల కమ్యూనిస్టు అభిమానులదే పైచేయిగావుంటున్నప్పటికి రష్యా ఈ విధంగా యుద్ధాన్ని అంతమొందించడానికి సిద్ధపడటంపట్ల పరిశీలకులు ఆశ్చర్యాన్ని ప్రకటిస్తున్నారు.

హైదరాబాదు ఫైన్ ఆర్ట్సు అసోసియేషన్

పాలక వర్గ సభ్యులు నిన్న సంస్థ కార్యాలయంలో సమావేశమై కొత్త నియమావళిని ఆమోదించారు.

పోలీస్‌కాల్పుల వల్ల ఒకని మృతి

బారాదశరథ్‌పూర్‌లో జరిగిన సంఘటన

అలహాబాదు, ఏప్రిల్ 3

నిన్నరాత్రి ఇక్కడకు 80 మైళ్ళ దూరంలోనున్న మేజా పోలీస్ స్టేషనుకు చెందిన బారాదశరథ్‌పూర్ అనే గ్రామంలో ఆగ్రామస్థులు పోలీసు బృందంపై దాడిచేశారు. ఆసందర్భంగా ప్రజల నడుపులో పెట్టడానికి ఒక సబ్ ఇనస్పెక్టర్ రివాల్వర్ పోల్చిగా ఒకడు చనిపోయాడు మరోవ్యక్తికి గాయాలు తగిలాయి.

ప్రజలచే దెబ్బలుతిన్న ఒక సబ్ ఇనస్పెక్టర్ పరిస్థితి తీవ్రంగా వుందని తెలుస్తున్నది. ఒక దొంగతనం కేసులో దర్యాప్తు చేయడానికి పోలీసులు ఆగ్రామం వెళ్ళారు. వారు అనుమానితులను ఒక చోటికి చేర్చుదాకా ప్రయత్నిస్తుండగా గ్రామస్థులు కొందరు వారిపై దాడిచేసిన ఫలితంగా ఇద్దరు సబ్ ఇనస్పెక్టర్లు గాయపడ్డారు. ఈ గాయపడినవారిలో ఒకసబ్ ఇనస్పెక్టర్ కాల్పులుజరిపిన ఫలితంగానే ఒకవ్యక్తి మరణించడం, మరోవ్యక్తి గాయపడడం జరిగింది.

ఈ సందర్భములో ఇంతవరకు 8 మందిని పోలీసులు నిర్బంధములోని తీసుకున్నారు

పోర్చుగల్‌నుండి గోవాకు దళాలు

భారతప్రభుత్వం ప్రత్యేక ప్రాముఖ్యం యివ్వడంలేదట

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3

16వందలుపోర్చుగీసుసైనికదళాలు పోర్చుగల్‌నుంచి గోవాకు చేరటం సైనికబలాలలో జరుగవలసిన మార్పులదృష్ట్యా జరిగిందని, దీనిని గురించి భారతప్రభుత్వం ప్రత్యేక ప్రాముఖ్యం యివ్వటంలేదని నేడు లోకసభలో ప్రధాని పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ పాదర్ అలీఖాన్. శ్రీ ఇంద్రజిత్ గుప్త సభధర్మపట్టికలోస్తూ ప్రతిపాదించిన తీర్మానానికియిచ్చిన సమాధానంలో పేర్కొన్నారు.

లిస్‌బన్‌లోని నేషనల్ నావిగేషన్ కంపెనికిచెందిన ఎస్.ఎస్. న్యాసాఅనే వ్యాపారనౌక 16వందలు పోర్చుగీసు సైనికబలగాలను పోర్చుగల్ నుంచి గోవాకు చేరవేసింది. యీనౌక గత నెల 8న లిస్బన్ నుంచి వచ్చింది. దీనిని గురించి పత్రికలలో పడ్డవార్తను ప్రభుత్వం గమనించిందని శ్రీ ఖాన్ చెప్పారు.

గోవాడామన్‌లో పనిచేయడానికి నియుక్తులైన సైనికదళాలనిర్దేశించిన పనిగడువు పూర్తిఅయినమీదట వారిని తరలించడానికై కొత్తగావచ్చిన బలగాలను వినియోగించటంజరుగుతుంది.

గోవా, డామన్ దయ్యాలలో చాలినన్ని పోర్చుగీసులబలగాలు వున్నాయన్న సంగతి ప్రభుత్వానికి తెలుసునని ఈసైనికబలాల రవాణానుగురించి ప్రభుత్వం ప్రత్యేకప్రాముఖ్యంయివ్వదని ఆయన అన్నారు.

లక్షడోసుల పోలియో వాక్సిన్ రష్యా నుండి సప్లయి

కానిదాన్ని నిలువచేసే సౌకర్యాలు లేవని ఆరోగ్య మంత్రి ప్రస్తావన

హైదరాబాదు, ఏప్రిల్ 3

గుంటూరు, కృష్ణా జిల్లాలో బాలపక్షపాతవ్యాధి (పోలియో) నిరోధానికయి లక్షడోసుల పోలియో టీకాల మందును సప్లయి చేయడానికి రష్యా వాగ్దానం చేసింది.

విలేఖరులతో ప్రసంగిస్తూ నేడిక్షయాన్ని రాష్ట్ర వైద్యమంత్రి శ్రీ పి. వి. జి. రాజు వెల్లడించారు.

ఒక పరిపరిపోడు రోజులలో ఈ పోలియో వాక్సిను రష్యా నుండి వస్తుంది. అయితే ఈ మందును నిలువ ఉంచే విషయం ఒక సమస్యగా తయారవుతున్నది. ఈ మందును నీరుగడ్డకట్టే టెంపరేచర్‌కన్న తక్కువలో నిలువ ఉంచాలి హైదరాబాదులో అయితే యీ మందును నిలువచేయ వచ్చుగాని జిల్లాలలో ఆ సౌకర్యాలు లేవు అని కూడా మంత్రి శ్రీ పి. వి. జి. రాజు తెలిపారు.

పోలియోవ్యాధి వ్యాప్తి చెందినమార్చి 7 నుండి 266 కేసులు రిపోర్టు అయ్యాయి.

కెన్నెడీ-డిగాల్ చర్చలు

ప్యారిస్, ఏప్రిల్ 3

అమెరికా అధ్యక్షుడు జాన్ ఎఫ్. కెన్నెడీ మే 31 వ తేదీనుండి జూన్ 2 వరకు ప్యారిస్‌లో ఉంటాడు ఆయన యీ సందర్భంగా ఫ్రెంచి అధ్యక్షుడు జనరల్ డిగాల్‌తో చర్చలు జరుపుతాడు. ఆయనవెంట కెన్నెడీ భార్యకూడా వస్తుంది.

భారీ విద్యుత్పరికరాల కర్మాగారం

ఆంధ్ర ప్రదేశ్‌లో స్థాపించాలని కేంద్ర మంత్రి వద్దకు రాయబారం

హైదరాబాదు, ఏప్రిల్ 3

ఆంధ్ర ప్రదేశ్ పార్లమెంటు సభ్యులు మీర్ అకబర్ అలీఖాన్, ఎస్. వెన్నారెడ్డి, రంగారెడ్డి, రామారెడ్డి, సామ్యూల్‌లు కేంద్ర డిప్యూటీ మంత్రి అహ్మద్ మొహియుద్దీన్ నాయకత్వాన కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ లాల్‌బహద్దర్ శాస్త్రిని మార్చి 30 న కలిశారు. ఆంధ్ర ప్రదేశ్‌లో భారీ విద్యుత్పరికరాల కర్మాగారాన్ని స్థాపించాలని వీరు కోరారు.

ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం కింద చర్య

పౌరహక్కులను అణచదని కేంద్ర హోంమంత్రి హామీ

రాయపూర్, ఏప్రిల్ 3

మతకల్లోలాలను రెచ్చగొట్టే వారిపై ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం క్రింద చర్యతీసుకోవడం ఆవేదిరాజ్యాంగం అనుమతించిన పౌరహక్కులను ఏ విధంగానూ అణచడం కాదని కేంద్ర హోంమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి గత శనివారంనాడు సారంగర్ లో పత్రికల వారితో మాట్లాడుతూ అన్నారు.

మతకల్లోలాలను రెచ్చగొట్టే వారిపై చర్యతీసుకోవడం అవసరమని అల్లర్లకు నిజంగా కారకులైన వారిపైన మాత్రమే చర్యతీసుకోబడుతుందని ఆయనన్నారు.

అల్లర్లను రెచ్చగొట్టడం ద్వారా శాంతికి భంగం కలిగించే వారితో ప్రభుత్వం కఠినముగా వ్యవహరిస్తుందన్నారు.

రాబోయే సాధారణ ఎన్నికలను ప్రస్తావించి ఈ ఎన్నికల్లో ఎక్కువమంది కొత్తవారికి అవకాశమివ్వాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సంఘం వాంఛిస్తున్నదని తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థులకు మిగిలిన యోగ్యతలతో బాటుగా పార్టీ సిద్ధాంతాలలో విశ్వాసాల్లో నమ్మకముండాలని కూడా ఎన్నికల సంఘం కోరుతున్నది. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిన నియోజక వర్గాలలోని ప్రస్తుత అభ్యర్థులజాబితా జూన్ నెల నాటికి సిద్ధపరచబడుతుందని మిగిలిన నియోజక వర్గాల అభ్యర్థుల జాబితా జూలై నాటికి సిద్ధపరుస్తారని ఆయన తెలియజేశారు.

అఖిలభారత కిసాన్ సభల పరిసమాప్తి

త్రిచూర్, ఏప్రిల్ 3

ఐదురోజులపాటు జరిగిన అఖిల భారత కిసాన్ సభ 18వ వార్షిక సమావేశాలు నిన్నసాయంత్రం ఇక్కడ ప్రత్యేకంగా నిర్మితమైన "లుముంబా నగర్"లో మూకుమ్మడి ప్రదర్శనలు జరపడంతో ముగిశాయి.

రాష్ట్రం నలుదిక్కులనుండి వచ్చిన వేలాదికిసాన్‌లు ఎర్రజండాలు పట్టుకొని దేశమంతటా సమగ్రమైన భూసంస్కరణలు ప్రవేశపెట్టాలని నినాదాలు చేస్తూ వీధులవెంట తిరిగి "లుముంబానగర్" ప్రవేశించారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

శ్రీ జగ్‌జీత్‌సింగ్ (పంజాబు) ఈ సంవత్సరానికి అఖిలభారత కిసాన్ సభ ప్రధానకార్యదర్శిగా ఎన్నికయ్యారు. శ్రీ ఎ. కె. గోపాలన్‌ను ఇంతకుక్రితమే అధ్యక్షునిగా ఎన్నుకున్నారు మిగిలిన కార్యవర్గసభ్యులు: ఉపాధ్యక్షులు: ఇంకం ముఖర్జీ. మండలి కందస్వామి సంయుక్తకార్యదర్శి- యస్.వి.పరులేకర్ కోశాధికారి ఎం. ఎ రసూల్. 26సభ్యులతో కిసాన్ సభ కేంద్రమండలి కూడా ఎన్నికైంది.

డాక్టర్
ఎస్. ఎం. లుఖ్మాన్
ప్రత్యేక కంటి పరీక్షకులు
నేత్రపరీక్షకు మరియు కంటి అద్దముల ఎన్నికకు దేశము యొక్క ప్రఖ్యాత నేత్రపరీక్షకుల సేవ పొందండి.
మేనేజర్
"జనతా ఆప్టిషియన్"
నిజాంపాహిరోడ్, ఫోన్: 5141
ఇంటర్వ్యూ సమయము.
ప్రతిదినము సాయంకాలము 4 నుండి 8 గం॥ వరకు.
మహిళలకు
పర్దాఏర్పాటు కలదు.

నేడే చూడండి!
బసంత్, హోమివాడియా సమర్పించు మహత్తర చిత్రము:
జబక్
(పూర్తి గేవాకలర్ చిత్రం)
తెలుగు చిత్రం. హిందీ చిత్రం.
అశోక్ మనోహర్
హైద్రాబాద్. నిజాంద్రాబాద్.
ఆటలు: 6-30 మరియు 9-30
మరియు
మార్కండేయ-వరంగల్.
చిత్రాడిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

ప్లవ సం॥ చైత్ర బ॥ తదియ ఉ. 10-39 విశాఖ రా. 10-6 రా. గ. 2-3 ప్రా॥ 3-37 వరకు
(శాలివాహన శకము: 14-1-1883)
4-4-1961 మంగళవారము

"పరమ సుఖము దృష్ణయుడుగు టరయఁగ నిట్లగుట పింగళా లాపములం బరిబోధిత మగు ధరణీశ్వర చెప్పెదఁ దెలియ వినుము వాని తెఱంగున్."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

4 ఏప్రిల్ 1961
మంగళవారము

చైనా చేసినతప్పును గ్రహించగలదా?

లోకసభలో విదేశాంగ శాఖ పద్దుపై జరుగుచున్న చర్చ సందర్భమున ప్రధాని శ్రీ జవహర్లాల్ అంతర్జాతీయ వ్యవహారాలలో మనదేశము నిర్వహించుచున్న గురుతరమైన పాత్రను కడు శ్లాఘనీయముగా వివరించినారు. నానాటికి క్లిష్టమవుతున్న ప్రపంచ పరిస్థితులు అంతర్జాతీయ రంగములో మన దేశపు బాధ్యతలను ఇనుమడింపజేయుచున్నవని ప్రధాని చెప్పిన మాటలు అక్షరాల సత్యమైనవి. గత సంవత్సరాలలో వివిధ అంతర్జాతీయ సమస్యలను పరిష్కరించుటలో భారత వైదేశికవిధానము పొందిన అపూర్వమైన విజయమును పరిశీలించినపుడు మన వైదేశికనీతియొక్కమూల సూత్రాలు ఎంత పటిష్ఠమైనవో వెల్లడి కాగలదు. జటిలమైన ప్రపంచ సమస్యలను ఎదుర్కొన్నప్పుడు కూడా విదేశాంగ విధానపు మూలసూత్రాలను మార్చుకోనవలసిన అగత్యము ఏర్పడలేదు. ఈ సత్యము మన తటస్థ శాంతియుత విదేశాంగ విధానము యొక్క సామంజస్యమును, అత్యధిక సంఖ్యాకుల ఆమోద యోగ్యతను చాటుచున్నది. ప్రధాని ప్రసంగములో తెలిపినట్లు మన విదేశాంగ విధానమును హర్షించే వారి సంఖ్య, అనుసరించే వారి సంఖ్య రోజులు గడచినకొద్దీ ఎక్కువవుతున్నది. అమెరికా సంయుక్త రాష్ట్రములలో నూతనముగా ఏర్పడిన ప్రభుత్వము స్థూలముగా మన విదేశాంగ విధానములోని మూల సూత్రములనే అనుసరించుటకు నిశ్చయించుట మనవైదేశిక నీతి సాధించిన ఘన విజయము. ప్రపంచములోని మరొక అగ్రరాజ్యము రష్యా ఇదివరకే మన శాంతియుత, తటస్థ విదేశాంగ విధానమును హర్షించి, గౌరవించుచున్నది. కేవలము సిద్ధాంతాలను నిర్వచించి బోధించుటతో మన దేశము సంతృప్తి పడినచో మనవిధానాలు ఇంతటి ఖ్యాతిని వహించి యుండెడివి కావు; మనము ఇతరులకు బోధించిన సిద్ధాంతాలను స్వయముగా మనము అనుసరించి వాటి ప్రాశస్త్యమును లోకమునకు వెల్లడించినాము. ఈసత్యమును నేటివరకు గ్రహించ గలుగని రెండు బధిరాంధక దేశాలు కమ్యూనిస్టు చైనా మరియు పాకిస్థాన్.

భారత ప్రధాని తమ ప్రసంగములో చైనా కొద్దిరోజుల లోనే తనుచేసిన తప్పును గ్రహించ గలదని ఆశించినారు. ఈ ఆశ యెంతవరకు నిజము కాగలదో చూడవలసి యున్నది. చైనా విధానాలు తెలిసిన వారికి, చైనా చర్యలను గమనించిన వారికి చైనాలో మార్పు రాగలదని తోచుటలేదు. ఇప్పటివరకు చైనా దురాక్రమణజరిగి రెండు సంవత్సరములు గడచినవి. ఈ దురాక్రమణకుతోడుగా చైనా పాకిస్థాన్‌తో ఉత్తరసరిహద్దులను గూర్చి చర్చించుటకు సిద్ధమవుచున్నది. ఈ కార్యకలాపాలు, యీ కుట్రలు చైనాలో పరివర్తనను సూచించుట లేదు. భారతదేశము తన సత్యవర్తనచే ఆసియాలోను ప్రపంచములోను గడించుచున్న ఖ్యాతిని చూసి చైనా సహించలేక పోతున్నది. చైనా ఈర్ష్యకు ఫలితమే యీ దురాక్రమణలు, కుట్రలు. ఆసియాలోని ఇతర దేశాలతో తనకుగల వివాదాలను పరిష్కరించుకొనుటలో చూపుతున్న సౌమనస్యము చైనా భారత దేశము యెడ చూపుటలేదు. భారతదేశమును అపకీర్తిపాలు చేయుటకు ఇది ఒక ఎత్తుగడ. ఇట్టి కుత్సిత విధానాల ద్వారా చైనా భారత దేశముతో పోటీ పడజాలదు. చైనా అనుసరించుచున్న ఈ తప్పుడు విధానాలను భారత కమ్యూనిస్టులు ఇంకను గ్రహించ లేక పోతున్నారు. చైనా దురుద్దేశాలను గమనించి కూడా కమ్యూనిస్టులు నేటివరకు ఖచ్చితముగా ఖండించక మౌనము వహించుట దేశద్రోహము. భారత కమ్యూనిస్టు పార్టీకి ఇది కొత్తకాదు. ఈపార్టీ అధీనములో నున్న శాంతిసమితి సమావేశాలు ఇటీవల జరిగినవి. సామాన్యముగా శాంతిసమితి దురాక్రమణలను ఖండించుట ఆచారము. కాని ఇటీవల వారి సమావేశములో చైనా దురాక్రమణను సమర్థించలేక పోయినారు. ఇది భారత కమ్యూనిస్టుల పరాధీనతకు మరో మచ్చుతునక. భారత కమ్యూనిస్టుపార్టీ మహాసభలు కొద్దిరోజులలో జరుగనున్నవి. కనీసము ఆ సభలలో చైనా కమ్యూనిస్టులకు రెండు సంవత్సరాలకింద జరిగిన చైనా దురాక్రమణ కనుపించగలదని, వారికి జ్ఞానోదయము కలుగగలదని ఆశించుచున్నాము. భారత ప్రభుత్వము సర్వదా అప్రమత్తతతోనుండి దురాక్రమణ తొలగింపునకు సమర్థవంతమైన చర్యలు దీసికొనవలసి యుండును.

బస్తర్ జిల్లాలోని ఆదివాస ప్రాంతాల పరిస్థితి

పరిశీలనకు ముఖ్యమంత్రి శ్రీ కట్జూ ప్రయాణం

భోపాల్, ఏప్రిల్ 3

బస్తర్ జిల్లాలోని అటలిక ప్రాంతాల్లో ఆదివాసులు సాగిస్తున్న ఆందోళన ఫలితంగా ఏర్పడ్డపరిస్థితిని పరిశీలించడానికి మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డా॥ కట్జూ విమానంలో జగదల్‌పూర్ వెళ్ళారు.

ప్రస్తుతంనిర్బంధంలోనున్న బస్తర్ మాజీ మహారాజు ప్రవీణ్ చంద్రభంజ్‌దేవ్ విడుదలకై ఈ ఆందోళన సాగుతున్నది.

డా॥ కట్జూవెంట ప్రణాళికల ఉపమంత్రి యస్. ఆర్. జాజూ పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ నాగూడుడా వెళ్ళారు.

గత శుక్రవారంనాడు పోలీసులు లోహండిగూడాలో కాల్పులు జరిపిన తర్వాత ఎటువంటి సంఘటన జరగలేదు బస్తర్ జిల్లాలోపరిస్థితి పూర్తిగా అదుపులో కొచ్చిందని అధికారవర్గాల ద్వారా తెలుస్తున్నది.

మొన్నటి పోలీసుకాల్పులలో 12 మంది మృతిచెందడం, ఐదుగురుగాయపడటం పాఠకులకు తెలిసిందే.

ఆక్రమిత భారతభూభాగాలు

విమోచన కలిగించాలని శ్రీ ప్రేమనాథ్ డోగ్రా అభ్యర్థన

జమ్మూ, ఏప్రిల్ 3

చైనా, పాకిస్తాన్‌ల ఆక్రమణలోనున్న భారత భూభాగాలకు విమోచన కలిగించాలని ప్రజాపరిషత్తు అధ్యక్షుడు పండిట్ ప్రేమ్‌నాథ్ డోగ్రా నిన్న పరిషత్తు 12వ వార్షిక సమావేశములో మాట్లాడుతూ కోరారు.

కాశ్మీర్ రాష్ట్రానికి రెండు వైపుల నుండి ప్రమాదము ముంచుకొస్తున్నదని, చైనా బెదిరింపులవల్ల దేశభద్రతకే ముప్పు ఏర్పడిందని ఆయనన్నారు.

ఒకప్పుడు "హిందీ-చీనా భాయీ భాయ్" అన్న చైనాయేనేడు లడక్‌లోని వేలకొద్దీ చదరపు మైళ్ళ భూభాగాన్ని ఆక్రమించి ఇండియాను వెన్నుపోటు పొడిచింది. చైనా దురాక్రమణకు సంబంధించి నంతవరకు భారత కమ్యూనిస్టులు పంచమాంగదళంగా వ్యవహరించడము గర్హనీయము. దేశరక్షణకై ప్రజాపరిషత్తు వారు పరిశ్రమించేటివరకు తమ రక్తాన్ని ధారపోయడానికి సిద్ధముగావున్నారు అని శ్రీ డోగ్రా ఉద్ఘాటించారు.

ప్రభుత్వ ఆంతరంగిక పరిపాలనను ప్రస్తావించి జమ్మూ-కాశ్మీర్ రాష్ట్రాల జనాభా దాదాపు సమానముగా వున్నప్పటికి అభివృద్ధి పనుల నిర్వహణలో జమ్మూను కాశ్మీర్‌తో సమానముగా చూడక పోవడము సిగ్గుచేటు. మన సచివాలయములో కాశ్మీర్‌కు సంబంధించిన ఉద్యోగులు 450 మంది వుండగా జమ్మూకు చెందినవారు 115 మంది మాత్రమే వున్నారు. ప్రత్యేకముగా జమ్మూలోనము ఏర్పాటైన ఉద్యోగాల్లో 25 శాతము "శాశ్వతులే" కే ఇవ్వడము జాగాలేదు అని శ్రీ డోగ్రా విమర్శించారు.

భారతజాతీయకాంగ్రెస్ 77వ మహాసభ

పాట్నా, ఏప్రిల్ 3,

వచ్చే సంవత్సరము భారత జాతీయ కాంగ్రెసు 77వ వార్షికోత్సవాన్ని జరపడానికి ఏర్పాట్లు చేయాలని బీహార్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ కార్యవర్గం నిశ్చయించిందని బీహార్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ అన్సారీ తెలియజేశారు. ఎప్పుడు ఎక్కడ జరపాలనేది ఇంకా నిర్ణయం కాలేదు. ఏర్పాట్లు చేయడానికి శ్రీ అన్సారీ అధ్యక్షతను ఒక స్వాగత సంఘము ఏర్పాటైంది. తగిన స్థలాన్ని నిర్ణయించడానికై ఈ సంఘం ఏప్రిల్ మధ్యాంతరములో తన మొదటి సమావేశాన్ని జరుపుతుంది.

జమ్మూ-కాశ్మీరు యుద్ధ విరమణ రేఖ

పాకిస్తానీయులచే 69 సార్లు ఉల్లంఘన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3

196 నవంబరు, 1961 మార్చి 28 తేదీల మధ్య పాకిస్తానీయులు 69సార్లు జమ్మూ-కాశ్మీర్ యుద్ధవిరమణరేఖను ఉల్లంఘించారని నేడు లోకసభ ప్రశ్నోత్తరాల సమయములో ప్రధాని చెల్లడించారు.

శ్రీ పంగార్కర్, శ్రీ డి. సి శర్మలు అడిగిన ప్రశ్నకు ఆయన లిఖిత పూర్వకముగా తెప్పిన జవాబులో సమితి సైనిక ప్రధాన పర్యవేక్షకుని ముందు యీ సందర్భములో 80 అభియోగాలు వుంచబడ్డాయన్నారు.

రెండవ ప్రణాళిక అంతానికి ధరల పెరుగుదల

దాదాపు 80 శాతమని లోకసభలో వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3

ధరలు పెరగకుండా నిలకడగా ఉండటానికే ప్రభుత్వ ఆర్థిక తదితర విధానాలు ఉద్దేశింపబడి ఉన్నాయని కార్మిక మరియు ప్లానింగ్ ఉపమంత్రి ఎల్. ఎన్. మిశ్రా నేడు లోకసభలో తెలిపారు.

ధరల స్థాయిని గూర్చి చేయబడిన ప్రశ్నలకు శ్రీ మిశ్రా సమాధానమిస్తూ ఆహారధాన్యాల ధరలు తగ్గిపోతున్నాయని ఉత్పత్తి చేయబడిన వస్తువుల ధరలు పెరుగుతున్నాయని సమాధానమిచ్చారు. మొదటి ప్రణాళికాంతం నుండి రెండవ ప్రణాళికాంతం వరకు ధరల స్థాయిలో 28 శాతం పెరుగుదల కాన్పించినదని శ్రీ మిశ్రా వెల్లడి చేశారు.

పత్రికా రచయితలకు గ్రాట్యుటీ

చట్టాన్ని సవరించుటకు ప్రభుత్వ సంకల్పం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3

పదిహేను సంవత్సరాలు ఉద్యోగం చేసిన వర్కింగ్ జర్నలిస్టులకు గ్రాట్యుటీ ఇచ్చే విషయమై వర్కింగ్ జర్నలిస్టుల చట్టాన్ని సవరించుటకు రాష్ట్ర ప్రభుత్వాల అభిప్రాయాలు కేంద్రానికి అందినవని నేడు లోకసభలో కార్మిక ఉపమంత్రి అబిదలీ ఒక సభ్యుడు వేసిన ప్రశ్నకు సమాధానమిచ్చారు. ఈ చట్టాన్ని సవరించేందుకు బిల్లును రూపొందించేముందు ప్రభుత్వం త్రైపాక్షిక సమావేశాన్ని ఏర్పాటుచేసి అందలి అంశాల పరిశీలింప చేయగలదన్నారు. ఒక నెల రోజులలో ఇట్టి సమావేశం జరుపబడగలదని దీనిని కార్మిక స్థాయీసంఘం ముందుకు తేవాల్సిన అవసరంలేదని అభిప్రాయపడినారు.

కాఫీ, రబ్బరుతోటల పనివారలు

వేతన నిర్ణాయక సంఘ నియామక ప్రతిపాదన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3

కేంద్ర కార్మికశాఖ ఉపమంత్రి శ్రీ ఆబిద్ అలీ నేడు లోకసభలో కాఫీ, రబ్బరు తోటలలో పనిచేయు వారి వేతనాల నిర్ణయ సంఘాన్ని ప్రభుత్వము నియమిస్తుందని తెలియచేశారు.

ఇనుము, ఉక్కు, సాంకేతిక పరిశ్రమలకు చెందిన వేతనాల నిర్ణయ సంఘాలను నియమించే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని వీరు వెల్లడించారు.

శ్రీ ఇలియాస్ ప్రశ్నకు ఉపమంత్రి శ్రీ ఆబిద్ అలీ యిచ్చిన జవాబులో ఫిలిం పరిశ్రమకు సంబంధించిన వేజ్ బోర్డును నియమించే ప్రతిపాదనయేమీ లేదన్నారు. సినిమా చలన చిత్ర రంగములో పనిచేయు వారి నిమిత్తము జీతాల నిర్ణయ సంఘాన్ని నియమించవలసిన అవసరాన్ని గురించి ప్రభుత్వం ఆలోచించటంలేదనిచెప్పారు వారు.

బెంగాల్ లోగల అస్సాం కాందిశీకులు

ఈమాసాంతంలోగా క్యాంపులు ఎత్తివేయబడుతాయని శ్రీఖన్నా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3

పశ్చిమ బెంగాల్‌లోని అస్సాం కాందిశీకుల శిబిరాలు ఈ మాసాంతంలోగా మూసివేయబడుతాయని కేంద్ర పునరావాస మంత్రి మెహర్‌చంద్ ఖన్నా నేడు లోకసభలో తెలిపారు. ఎస్. ఎమ్ తెలర్జీ వేసిన స్వల్ప వ్యవధి ప్రశ్నకు సమాధానమిస్తూ జనవరి మధ్యవరకు ఈ శిబిరాలలో ఉన్న కాందిశీక కుటుంబాల సంఖ్య 6262 అని వీరిలో 5618 కుటుంబాలు తిరిగి అస్సామ్‌కు పిలిపించుకోబడినవని శ్రీ ఖన్నా వివరించారు.

ఆక్రాయి పన్నువసూలులో ఇబ్బంది

హైద్రాబాద్, ఏప్రిల్ 3

ఆక్రాయి పన్నును వసూలు చేసే సందర్భంలో మెట్రిక్ తూకాలు, కొలతలను యింతవరకు మున్సిపాల్టీ ప్రవేశ పెట్టలేదని హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది సంఘ ప్రధాన కార్యదర్శి హాబీల్ మహబూబ్ నిన్న వెల్లడించారు. దీని వల్ల యీ పన్ను విషయంలో వ్యాపారస్తులు, మున్సిపల్ సిబ్బంది యిబ్బందుల నెదుర్కొనటం తటస్థిస్తున్నదని, వీటిని పరిష్కరించుటకు ఆక్రాయి పన్నును తేలిక పద్ధతిలో వసూలు చేయటమే సరియైన మార్గమని ఆయన అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు.

బాంబు ప్రేలుడు ఫలితముగా ఒక బాలిక మృతి : 32 మందికి గాయాలు

కాన్‌స్టాంటైన్, ఏప్రిల్ 3

నిన్నరాత్రి ఇక్కడ సంభవించిన బాంబు ప్రేలుడు ఫలితంగా 17 ఏండ్ల యూరోపియన్ బాలిక ప్రాణాలను కోల్పోయింది. 32 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఇందులో అత్యధికులు మహమ్మదీయులు.

అల్జీర్స్‌లో ఒక తిరుగుబాటుదారు టర్కిష్ స్నానాగారంవద్ద చేతి బాంబును విసరగా ఒక ఫ్రెంచి సైనికుడు మరణించాడు.

లేబర్ కమిషనర్‌గా శ్రీ గురుస్వామిసేవ

మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ప్రశంస

హైద్రాబాద్, ఏప్రిల్ 3

వివిధ పాలకవర్గాలలో సహోద్యోగతను పాటిస్తూ సమర్థతతో 15 నెలల పాటు లేబర్ కమిషనర్ పదవిని నిర్వహించిన శ్రీ ఎన్. కె. గురుస్వామి శక్తిసామర్థ్యములు, ఆయన చేసిన కృషిని రాష్ట్ర కార్మికశాఖా మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి శ్లాఘించారు.

కార్మికశాఖ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి శ్రీ గురుస్వామి గౌరవార్థం ఐ.ఎన్.టి.యు.సి. తెలంగాణాశాఖ కార్యదర్శి నిన్న సాయంతము యిక్కడ ఏర్పాటుచేసిన విందు, సందర్భంగా ప్రసంగించారు. శ్రీ గురుస్వామి సింగరేణి కాలరీసుకు మేనేజింగ్ డైరెక్టరుగా నియమితులైనారు. ఈ సందర్భంగానే శ్రీ గురుస్వామి స్థానే లేబర్ కమిషనర్‌గా నియమించబడిన శ్రీ ఇ.వి. రాంరెడ్డికి ఐ.ఎన్.టి.యు.సి. తెలంగాణాశాఖ కార్యదర్శి శ్రీ ఎం.ఏ. రషీద్ స్వాగతము చెప్పారు. శ్రీ ఎన్. కె. గురుస్వామి, శ్రీ రాంరెడ్డి తమకు జరిపిన గౌరవమునకు ఉచిత రీతిని జవాబు చెప్పారు.

ఆర్.టి.సి. ఎక్జిక్యూటివ్ ఆఫీసర్ హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, శ్రీ వాసుదేవ్ నాయక్ ఎం.ఎల్.ఏ, శ్రీ వి.ఎల్. భండారీలు విందుకు వచ్చిన ప్రముఖులలో కలరు. శ్రీ ఎ.ఆర్. వీరాస్వామి వందన సమర్పణ చేశారు.

ఫతేనగర్ గ్రామ పంచాయతి

హైద్రాబాదు, ఏప్రిల్ 3

గ్రామ పంచాయతి కార్యాలయం ఫతేనగర్ తాలూకా గర్కిక శ్రీమాన్ కడారి నరహరి సర్‌పంచ్‌గాను, నరసింహ ఉపసర్‌పంచ్‌గాను ఎన్నికయినారు.

బిహార్ రాష్ట్రకాంగ్రెస్ ఎన్నికల కమిటీ

12గురు సభ్యులలో 10 మంది ఎన్నిక

పాట్నా, ఏప్రిల్ 3

బీహార్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నిన్న రాష్ట్రకాంగ్రెస్ ఎన్నికలసంఘంలోని 12మందిసభ్యులలోను 10మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నది. ఈసమావేశానికి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ అన్సారీ అధ్యక్షత వహించారు.

ఎన్నికైన సభ్యులపేర్లు: శ్రీయుతులు కృష్ణవల్లభ్‌సాహే, హరినాథ్ మిశ్రా, భోలాచాన్వన్, బీర్‌చంద్ పటేల్, సత్యేంద్ర నారాయణసిన్హా, మహేశ్ ప్రసాద్ సిన్హా, శ్యాంసుందర్ మిశ్రా, రాజేంద్రమిశ్రా, యోగేంద్ర యాదవ్, కుమారి రాజేశ్వరి, సరోజ్ దాస్.

బీహార్ ముఖ్యమంత్రి శ్రీ వినోదానంద్ ఝా. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు అన్సారీ ఎక్స్ ఆఫీషియో సభ్యులుగా వుంటారు. డా॥ సయ్యద్ మహమ్మద్, ప్రదీప్ నారాయణ్ సిన్హా ప్రత్యేకఆహ్వానితులుగా ఎన్నికలసంఘ సమావేశాలకు హాజరవుతారు.

మొదట్లో బీహార్ ఖాదీబోర్డు అధ్యక్షుడు మహేశ్ ప్రసాద్ సిన్హా రాష్ట్ర కాంగ్రెస్‌లోని ఐకమత్యాన్ని నిరూపించడానికి ఈఎన్నికల సంఘసభ్యుల నియామకాన్ని ముఖ్యమంత్రికి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షునికి, శ్రీ రాజగోపాలన్‌కు అప్పగించాలని ప్రతిపాదించగా కృష్ణవల్లభ్ సాహే దాన్నిబలపరిచారు ఆమీదట శ్రీ అన్సారీ ముఖ్యమంత్రిని, రాజగోపాలన్‌నుసంప్రదించి 10మందిపేర్లను ప్రకటించారు.

ప్రాచీన నాణేలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3

ఇటీవల లైబీరియా రాజధాని సోఫియాకు సమీపంలో ఒక కుండలో 500 వెండి నాణేలు దొరికాయి. బెల్జియన్ సామ్రాజ్య కాలంనాటి బెల్జియన్ నాణేలు, 8వ సిగిస్‌మాండ్ బొమ్మగల పోలిష్ నాణేలు, 13 వ 14 వ లూయీల కాలంనాటిఫ్రెంచినాణేలు వీటిలో వున్నాయి. మధ్యయుగాల్లో విదేశాలతో సోఫియా వ్యాపారం చేసేదనడానికి మరొక నిదర్శనం.

జాతివెలివిధానానికి కేప్ టౌన్ ముస్లింలనిరసన

జోహాన్స్‌బర్గు, ఏప్రిల్ 3

కేప్ టౌన్‌లోని ముస్లింలు వారి సంస్థలు దక్షిణాఫ్రికా ప్రభుత్వంఅనుసరిస్తున్న జాతివివేక విధానాన్ని విమర్శిస్తూ ఒక కరపత్రాన్ని విడుదల చేశాయి.

మసీదుల్లోనుముస్లింల ఇతరప్రార్థన స్థలాలలోను రంగుతూపువారికై నిర్దేశిస్తూ చేయబడిన ప్రత్యేకప్రాంతాల చట్టం యొక్క దుష్ఫలితాలు వివరించబడుతున్నాయి.

అణచబడిన వర్గాలకోర్కెలు

ప్రభుత్వోద్యోగాలలో 65 శాతం తమకు కేటాయించాలని అభ్యర్థన

పాట్నా, ఏప్రిల్ 3

అణచబడి ఆధోగతిలోనున్న వివిధ వర్గాలవారు పైతరగతులవారిస్థాయి నందుకోవడానికి వీలుగా వారికై ప్రభుత్వ ఉద్యోగాల్లో 65 శాతం ప్రత్యేకించాలని గతరాత్రి ఇక్కడ సమాప్తమైన కులతత్వ నిర్మూలన మహాసభ తీర్మానించింది.

ఈ ప్రత్యేకించబడిన ఉద్యోగాలు మహిళలకు, హరిజనులకు, ముస్లింలకు, నిమ్నవర్గాలకు, ఆదివాసులకు. వారు అర్హులా, అనర్హులా అనే విచక్షణలేకుండా ఇవ్వాలని వీరు అభ్యర్థించారు.

భూమిలేనివారికి సాగుచేసుకోవడానికి గృహాల నిర్మాణానికి వెంటనే భూమిని పంచాలని కూడా వీరు సూచించారు. వర్ణాంతరవివాహాలు చేసుకున్నవారికి ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రాధాన్యం ఇవ్వాలని ఇంటిపేర్లుగాని తదితర బిరుదులు కాని కులాన్ని సూచించేవిగా ఉండ కూడదని కూడా ఈ మహాసభ తీర్మానించింది.

సిక్కిం డార్జిలింగ్ ప్రజలకై రేడియో కేంద్రం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3

సిక్కిం డార్జిలింగ్ ప్రాంతాలకు ఉపయోగపడే విధంగాకుర్ సోంగ్‌లో రేడియోస్టేషన్‌ను ఏర్పరచుటకు భారత ప్రభుత్వము నిర్ణయించినది. సమాచార బ్రాడ్‌కాస్టింగ్ శాఖా మంత్రి పార్లమెంటరీ కార్యదర్శి ఎ. సి. జోషి నేడు లోకసభలో ఈవిషయాన్ని తెలిపారు. ఈఆర్థిక సంవత్సరములోనే యీ రేడియో కేంద్రం ఏర్పరచబడగలదని సూచించారు.

భారతదేశంకొన్న రష్యన్ విమానాలు

సరిహద్దు ప్రాంతంలో ఎగరడం ప్రారంభం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3

ఇటీవలే రష్యానుండి కొనుగోలు చేసిన విమానాలు లడక్‌లోనిలే ప్రాంతముపై ఎగరడము ప్రారంభించాయని తెలుస్తున్నది.

భారతీయ పైలట్లు రష్యన్లతోడ్పాటుతో మంచుతో కప్పబడిన హిమాలయ శిఖరాలపై ఈ విమానాలను తిప్పుతున్నారు.

ఇండోచైనా సరిహద్దు ప్రాంతము పనిచేయడానికై అభివృద్ధి లోర్డుకు నాలుగు ఇంజన్లుకల రష్యన్ విమానం కొనబడింది. ఇది ప్రస్తుతము భారత వైమానిక దళము ఆధీనములోనున్న విమానాలన్నిటికంటె పెద్దది. అన్ని వాతావరణాలకు తట్టుకోగల్గే ఈ విమానము గంటకు 400 మైళ్ళకు పైగా వేగముతో పోగలదు.

కరీంనగర్‌లో బహుమతి బాండ్ల పథకం

కరీంనగర్, ఏప్రిల్ 3

కరీంనగర్‌లో మొదటి వ్యాయముగా బహుమతి బాండ్ల పథకము ప్రవేశపెట్టిన సందర్భంగా గతనెల 1వ తేదీన జరిగిన డ్రాలో పెద్దపల్లి జూనియర్ బేసిక్‌స్కూలుప్రధానోపాధ్యాయుడు శ్రీ ఎం. రాజారెడ్డికి తృతీయ బహుమతి వెయ్యిరూపాయలు లభించినవి.

బహుమతి వచ్చిన మొత్తములో 8 శాతము వ్యవసాయాభివృద్ధికి మిగతాది బహుమతిబాండ్లు కొనుటకు వినియోగించతలచినట్లు శ్రీ రాజారెడ్డి కరీంనగర్ జిల్లా పౌర సంబంధాల అధికారికి తెలియచేశారు.

శ్రీ రెడ్డి స్వస్థలం సుల్తానాబాద్ తాలూకాలోని సుద్దాల గ్రామం. ఆయన కొద్ది జీతం కల బీదఉపాధ్యాయుడు.

పెకింగ్‌లో నేపాల్ రాయబారి

కేసర్ బహద్దుర్ నియామకము

ఖాట్మండు, ఏప్రిల్ 3

నేపాలు ప్రభుత్వం కేసర్ బహద్దుర్‌ను చైనాలో తమ రాయబారిగా నియమించింది.

శ్రీ నారాప్రకాష్ థాపా భారత దేశంలో నేపాల్ రాయబారిగానియమితుడయ్యాడు.

బ్రిటన్, రష్యా, అమెరికా, ఇటలీలలో రాయబారులుగా నియమించబడనున్న వాళ్ళపేర్లను త్వరలోనే ప్రకటించగలరనుకుంటున్నారు. ఈ పదవులకు శ్రీయుతులు హరిప్రసాద్ లాయిరాలా, సువర్ణషంషేర్, శాంతిప్రసాద్ ఉపాధ్యాయ, హరేంద్ర బహదూర్ సింగ్‌ల పేర్లు వినవస్తున్నాయి.

అవసర వస్తువులపై అమ్మకంపన్ను మినహాయింపు

కేరళ ప్రభుత్వానికిఉన్న అధికార సంఘ సూచనలు

త్రివేంద్రమ్, ఏప్రిల్ 3

ఆహార ధాన్యాలు, కాయగూరలు దేనేతవస్త్రాలు మొదలయినసామాన్య మానవుని దైనందినవసరాలపై అమ్మకపుపన్నును మినహాయించాలని కేరళ ప్రభుత్వం అమ్మకం పన్నుపై ఉన్న అధికారాలతో ఏర్పాటుచేసినసంఘం తన నివేదికలో సిఫార్సు చేసింది.

దీనికి బదులుగా కొన్ని రకాల విలాస వస్తువులపైన, రాష్ట్రప్రభుత్వాన్ని సంపూర్ణాధిపత్యం నున్న మిరియాలులాంటి వస్తువులపై పన్ను విధించాలని ఈ సంఘం సూచించింది.

ఈ సంఘం అధ్యక్షుడు శ్రీ పటరాజ పిళ్లై మాట్లాడుతూ తాము జరిపిన పరిశీలనలో రెండు

ఆకాశవాణి

హైద్రాబాదు-ఎ

బుధవారం, ఏప్రిల్ 5

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 డి శేషగిరిరావు: వయొలిన్, 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా-8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 మహిళా సమాజం, (హైద్రాబాద్ నుండి కిలే), 1-30 మద్దులపల్లి లక్ష్మీనరసింహశాస్త్రి, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6.00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 రేడియో వార్తావాహిని (హైదరాబాద్ నుండి కిలే), 7-40 లలిత సంగీతం: 8-00 నాటిక (హైద్రాబాద్ నుండి కిలే), 8-30 ఎ. ఐ. ఆర్. వాద్య బృందము, 8-45 సన్నిహిత సంగీత సంప్రదాయాలు, 9-00 అం-వా, 9-15 లలిత సంగీతం: 9-30 (ఢిల్లీ నుండి కిలే) 9-50 కె.వి. రెడ్డి: వయొలిన్, 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 కు భోదయం, 6-40 భక్తిరంజని (హైదరాబాదునుండి కిలే) 7-00 తె-వా, 7-15 హైదరాబాదు ఎ వలె, 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 మహిళా సమాజం, (హైద్రాబాద్ నుండి కిలే), 1-30 మద్దులపల్లి లక్ష్మీనరసింహశాస్త్రి, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6.00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 రేడియో వార్తావాహిని (హైదరాబాద్ నుండి కిలే), 7-40 లలిత సంగీతం: 8-00 నాటిక (హైద్రాబాద్ నుండి కిలే), 8-30 ఎ. ఐ. ఆర్. వాద్య బృందము, 8-45 సన్నిహిత సంగీత సంప్రదాయాలు, 9-00 అం-వా, 9-15 లలిత సంగీతం: 9-30 (ఢిల్లీ నుండి కిలే) 9-50 కె.వి. రెడ్డి: వయొలిన్, 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

జడ్చర్లలో శ్రీరామనవమి

8 వేలమందికి అన్నదానం

జడ్చర్ల, ఏప్రిల్ 3

శ్రీరామనవమి మహోత్సవ సందర్భమున శ్రీ ఆంజనేయ దేవాలయములో ప్రతి సంవత్సరంవలెనే ఈ సంవత్సరంకూడ అతి వైభవముగా ఉత్సవములు జరుపబడినవి. నవమి రోజున సీతాకళ్యాణము సందర్భములో పట్టణములోని స్త్రీలు ఎక్కువ సంఖ్యలో పాల్గొనిరి. గత సంవత్సరములకన్న ఈ సంవత్సరము స్త్రీలు పురుషులు ఎక్కువ సంఖ్యలో సీతారామ కళ్యాణమును తిలకించి స్వామి వారికి కట్నాలు, కానుకలు చదివించిరి. యిట్టి సందర్భములో గ్రామములోని ఒక బీద మార్వాడి యువకుని వివాహముకూడ జరుపబడినది. 26-3-61 ఆదివారం శ్రీరాముని పట్టాభిషేకము కనులపండువుగా జరుపబడినది. రాత్రి 8 గంటల నుండి శ్రీరామచంద్రుని రథముపైన బ్రహ్మాండమైన ఊరేగింపు తీయబడినది. ఊరేగింపులో దాదాపు 2 వేల జనము పాల్గొనిరి. 27-3-61 సోమవారము అమృత స్థానములు స్వామి సేవ తీయబడి మధ్యాహ్నము నుండి 8 వేలకు పైగా బీదప్రజలకు అన్నదానము చేయబడినది. ఈ కార్యక్రమములో గ్రామప్రముఖులు యువజనులు అతి ఉత్సాహముతో పాల్గొని శ్రీరామ నవమి మహోత్సవము దిగ్విజయము గావించిరి.

మూసాబిల్డింగ్ ఆబిడ్‌రోడ్‌నందు 9-4-61 ఆదివారము జరుగు

వేలంను తప్పక దర్శించండి

హైద్రాబాద్ నవాబుల ప్యాలెస్‌నుండి సేకరించబడిన అపురూప వస్తువులు!

క్యూరియోస్, పూర్వపు చైనా పాలరాతి విగ్రహములు, కంచు విగ్రహములు, ఇంగ్లీషు క్రాకరీ, కట్లరీ, గాజు వస్తువులు, ఇ. పి. వేర్, చాందిలరీలు, బుట్టలు, తివాచీలు, డ్యూరీలు, ఐరన్ సేఫ్‌లు, విద్యుత్ పంఖాలు, రిఫ్రిజిరేటర్ మరియు అనేక రకముల అలంకరణ వస్తువులు, ఫర్నీచర్.

తనిఖీ ఏప్రిల్ 7, 8 తేదీలు.

జె మూసా అండ్ సన్స్,

ఆక్షనీర్స్, బ్రాంచి మూసా బిల్డింగ్, ఆబిడ్‌రోడ్. ఫోన్: 4849.

నేటి రాత్రి నేటి రాత్రి

జెమినీ వారి

ఘుంఘట్

(హిందీ)

తా: మీనారాయ్, ఆషాపరేఖ్, భారత్ భూషణ్, ప్రదీప్ కుమార్, ఆగ, కన్హయ్యలాల్, మినో మంతాజ్.

బసంత్ అజంతా

హైద్రాబాద్ (కాచిగూడ బస్‌స్టాప్‌వద్ద) సికింద్రాబాద్

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30. నేడు 2 ఆటలు: 6-15, 9-15

బసంత్ టాకీస్‌లో ఆటలసమయాల్లో ఉన్నతతరగతులకు అడ్వాన్సుబుకింగ్.

(Bahar)

నేటి రాత్రి నేటి రాత్రి

దేవర్ ఫిలిమ్స్. **కార్మికవిజయం**

తా: జెమినీ గణేశన్, ఎస్. వి. సుబ్బారావు, బి. సరోజాదేవి, రీటా, కన్నాంబ, మాలతి, మున్నగువారు.

సాగర్ అలంకార్

హైద్రాబాద్. సికింద్రాబాద్

నేడు ఆటలు: 6-30 మరియు 9-30 గం॥

బల్గేరియాలో హృద్రోగ శస్త్ర చికిత్సా కేంద్రం

కొత్తఢిల్లీ, ఏప్రిల్ 3

హృద్రోగ శస్త్రచికిత్సా ప్రవీణుల జ్ఞానాన్ని, అనుభవాన్ని, కృషిని సమీకరించి, ప్రమాదకర హృద్రోగాలతో బాధపడే రోగులకు ఉత్తమమైన శస్త్ర చికిత్సను అందించడానికై బల్గేరియా రాజధాని సోఫియాలో కేంద్ర వైద్య విద్యాలయానికి అనుబంధంగా ఒక హృద్రోగ శస్త్ర చికిత్సా కేంద్రం నెలకొల్పబడింది. ఆచార్య స్టోయానోవ్ యీ కేంద్రానికి అధిపతి.

ఈ కేంద్రములో ఒక క్లినిక్కు, ఆపరేషన్ గదులు, సలహా గదులు, లేబొరేటరీలు వగైరా వుంటాయి.

ప్రసిద్ధ బల్గేరియన్ హృద్రోగ శస్త్ర వైద్యులు, రేడియో లజిస్టులు, తదితర ప్రవీణులు యీ కేంద్రములో నియమింపబడతారు. అత్యుత్తమ ఎక్స్‌రే యంత్రాలు "కృత్రిమగుండె" యంత్రము ప్రత్యేకమైన గుండె, మెదడు, నెత్తురుకంట్రోలు పరికరాలు మొదలైనవి కేంద్రములో సమకూర్చబడతాయి.

హృద్రోగులకు యీ కేంద్రపు ప్రవీణుల వైద్యసలహా లభిస్తుంది.

మున్ముందు యీ కేంద్రము హృద్రోగ శస్త్ర చికిత్సా పరిశోధనా సంస్థగా రూపొందుతుంది.

మెట్లు ఎక్కే ట్రక్కు

లండన్, ఏప్రిల్ 3

భవనాల మెట్లు ఎక్కి రెఫిజిరేటర్లూ స్టవ్‌లవంటి వాటిని భద్రంగా బట్వాడాచేసే తేలిక ట్రక్కు నొకదానిని యువైలెడ్ కింగ్డంలో ఒక సంస్థ తయారు చేసింది. దీని సహాయముతో 2 క్వార్టర్లబరువు సామానును ఒకమనిషి చేరవేయవచ్చు. 10 క్వార్టర్ల బరువు సామానునుకూడా సులభంగా చేరవేయవచ్చు.

భారతదేశంలో ఉర్దూ ప్రాధాన్యం

క్రమంగా తగ్గిపోతున్నదని కేంద్రమంత్రి డాక్టర్ గోపాలరెడ్డి వివరణ

అలీగర్, ఏప్రిల్ 3

ఉర్దూ మాతృభాషగా కలవారు ఏదైనా ఇతర భారతీయ భాషను నేర్చుకోవడంతగునని కేంద్ర రెవెన్యూ పౌరవ్యయమంత్రి డా॥ బి. గోపాల రెడ్డి సలహా ఇచ్చారు.

ఇక్కడ ఉర్దూ కాన్వొకేషన్‌లో ప్రసంగిస్తూ స్వాతంత్ర్యానికి పూర్వం పంజాబ్, ఢిల్లీ, యు. పి. బిహార్ లలో ఉర్దూకుగల స్థానం ఇప్పుడు పంజాబ్‌లో లేదని ఆ ప్రాధాన్యం తగ్గిపోయిందని, రెండు దశాబ్దాల క్రితం ఉర్దూ దాదాపు చాలా మందికివచ్చేదని ఇప్పుడు ఉర్దూ నేర్చుకునే సౌకర్యాలు అన్ని స్థలాలలో లేవని పంజాబులో ఈతరం వారిలో చాలా కొద్ది మంది పర్షియన్ లిపిలో ఉర్దూను నేర్చుకుంటున్నారని డా॥ గోపాలరెడ్డి గారు తెలిపారు. వెనుకటి తరపు సిక్కులు, హిందువులు, ముస్లింలకు ఉర్దూవచ్చేది. ఇప్పుడు పంజాబ్ మెట్రిక్‌కు హాజరయ్యే విద్యార్థులలో ఏకొద్దిమందో ఉర్దూను తీసుకుంటున్నారు. యు పి. బిహార్ లలోను అంతే అని వీరు తెలిపారు.

శ్రీ వెంపటి పురుషోత్తం (ఎం ఎల్.సి) కి సన్మానం

విజయవాడ, ఏప్రిల్ 3

ఆంధ్ర ప్రదేశ్ లో ముఖ్యంగా సర్కారు జిల్లాలలో పేరు పొందిన ప్రముఖ ప్రధానోపాధ్యాయులు, విధాన పరిషత్సభ్యులు శ్రీ వెంపటి పురుషోత్తమునకు వారి 61వ జన్మదిన సందర్భాన విజయవాడలో ఘనముగా యీనెలలో సన్మానం చేయడానికి ఆయన పూర్వ విద్యార్థులు, మిత్రులు యిటీవల సమావేశమై ఒక ఆహ్వాన సంఘాన్ని యేర్పాటుచేశారు. కృష్ణా జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ యార్లగడ్డ శివరామప్రసాద్ ఎం.ఎల్.ఏ. ఈ సంఘానికి అధ్యక్షులు, ఆంధ్ర ప్రదేశ్ విధాన పరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ గోకరాజు సుబ్బరాజు ఉపాధ్యక్షులుగాను, శ్రీ సుందర చంద్రశేఖరరావు (నందిగామ) కార్యదర్శిగాను నియమితులు అయినారు.

సన్మానసంఘ కార్యదర్శి విరాళాలు పంపదలచినవారు కార్యదర్శి పేరిట నందిగామకు పంపవలసిందని విజ్ఞప్తి చేశారు.

నిప్పులో వేసినా కాలని తెర గుడ్డలు

లండన్, ఏప్రిల్ 3

లండన్‌లోని ఎరల్స్ కోర్టులో గృహోపకరణాలూ, అలంకరణ వస్తువుల ప్రదర్శన ఇటీవల ప్రారంభమైనది. తెరగుడ్డకు వనికివచ్చే కొత్త రకం గుడ్డను ఈ ప్రదర్శనలో చూపిస్తున్నారు. ఈ గుడ్డ కుంగదు. వెలిసిపోదు ఇస్త్రీచేయవలసిన అవసరమే ఉండదు. నిప్పు అంటుకోదు. తడిపి ఆరవేయడం ఏడు నిమిషాలలో పూర్తి అవుతుంది.

సహకార వ్యవసాయ శిక్షణ శిబిరం ముగింపు

మంత్రి (పూనా), ఏప్రిల్ 3

సహకార వ్యవసాయ కార్యకర్తల 17 రోజుల పరిశీలనశిబిరం ఇక్కడ ముగిసింది. ఆశిబిరానికి హాజరైనవారు సహకార వ్యవసాయాన్ని రైతుల పాలిటి పెన్నిధిగా జాతీయోద్యమంగా మార్చడానికి తాము కృషిచేయగలమని పునరుద్ఘాటించారు.

తృతీయ ప్రణాళికాకాలంలో దేశవ్యాప్తంగా 8,200 సహకార వ్యవసాయ సమూహాపాలెక్టులను అమలు జరపడానికి ముందు అధికారులకు అనధికారులకు శిక్షణఇవ్వడానికిజరిగే దేశవ్యాప్తకృషిలో భాగంగా యీ శిబిరం నిర్వహించబడింది.

మహారాష్ట్ర, గుజరాత్, మైసూర్ రాష్ట్రాలకు చెందిన 45 మంది కార్యకర్తలు యీశిబిరానికి హాజరైనారు. వీరు సహకారవ్యవసాయంపై గోష్ఠులను ఏర్పాటుచేశారు. సహకారవ్యవసాయ సంఘాలను పరిశీలించారు.

సహకారవ్యవసాయంపట్ల రైతులు అమితోత్సాహంతోవున్నారనీ, వారు ఆఉద్యమానికి నాయకత్వం వహించగలరనీ, పలువురు వెల్లడించారు.

కేంద్రసమాజసేవాశాఖ సహకారశాఖ ఉపమంత్రి శ్రీ బి.ఎస్. మూర్తి ఆశిబిరానికి హాజరైనవారి నభినందిస్తూ, సహకార వ్యవసాయంపట్ల వ్యతిరేకత రైతులవద్దనుంచిగాక నగరప్రాంతాల నుంచీ వస్తున్నదన్న విషయాన్ని సభ్యులు, గ్రహించివుంటారనీ, సహకారసేద్యంపట్ల నిర్మాణాత్మకమైన విమర్శలువాంఛనీయమైనవనీ ప్రత్యామ్నాయ సూచనలు విమర్శకులుచేయడం లేదనీ ఆయన అన్నారు. 1927 లోనే భారత వ్యవసాయ పద్ధతులను పరిశీలించిన బ్రిటిష్‌ప్రవీణుల జట్టు భారతదేశంలో సహకార వ్యవసాయాన్ని ప్రవేశపెట్టాలని సిఫార్సు చేసిందనికూడాఆయన తెలియజేశారు.

సహకార వ్యవసాయంతోపాటు, పాడి, కోళ్ళ పెంపకం పరిశ్రమలను గ్రామప్రాంతాలలో ప్రవేశపెట్టి రైతులఆదాయాన్ని పెంచడానికి తోడ్పడాలని గుజరాత్ సహకార ఉపమంత్రి శ్రీ టి.ఎన్ పాటీ సూచించారు.

కాశ్మీర్ ఇండియాలో అంతర్భాగమే

కాశ్మీర్ ప్రధాని పునరుద్ఘాటన

మొఘల్‌సరాయ్, ఏప్రిల్ 3

జమ్మూ, కాశ్మీర్ రాష్ట్రం "ఆచంద్రతారార్కం" భారతదేశంలో అంతర్భాగంగానే వుండిపోగలదని కాశ్మీర్ ప్రధానిబక్షీగులాంమహమ్మద్ మొఘల్‌సరాయ్ మున్సిపల్ బోర్డు నిన్న తనగౌరవార్థం ఏర్పాటుచేసిన విందులోమాట్లాడుతూఉద్ఘాటించారు.

ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని, భాషా, మత స్వాతంత్ర్యాన్ని ఇచ్చిన భారతదేశంలో కలిసివుండి పోవాలనే కాశ్మీర్ నిర్ణయాన్ని ఈభూమండలంలోని ఏశక్తి మార్చలేదని ఆయన స్పష్టీకరించారు.

కాశ్మీర్ మహాత్మాగాంధీ పంథానుసరిస్తూ ప్రధాని శ్రీ నెహ్రూ మార్గదర్శకత్వంలో పురోభివృద్ధి చెందుతున్నది అంటూ శ్రీ గులాం మహమ్మద్ కాశ్మీర్ ప్రజలు జాతి సమైక్యతకు, సౌభాగ్యానికి కష్టించి పనిచెయ్యాలని విజ్ఞప్తిచేశారు.

ఈదేశంలోని మహమ్మదీయులు తాముకూడా భారతీయులమని గుర్తించి ఇతరులతోకలిసి జాతి ఐకమత్యానికి కృషిచెయ్యాలి అని ఆయన ఉద్బోధించారు. మొదట్లో, మొఘల్ సరాయి మున్సిపల్ బోర్డు అధ్యక్షులు శ్రీ పరస్‌నాథ్ కాశ్మీర్ ప్రధానికి స్వాగతంచెప్పారు.

ఆదిలాబాద్, నిర్మల్ మున్సిపల్ ఎన్నికలు

వివిధపార్టీల సన్నాహాలు

ఆదిలాబాద్, ఏప్రిల్ 3

ఈనెల 28న యిక్కడ జరుగనున్న మున్సిపల్ ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్, కమ్యూనిస్టుపార్టీలకు చెందిన అభ్యర్థులు తమఎన్నికల ప్రచారాన్ని శీఘ్రంగా సాగించటం ప్రారంభించారు. ఈఎన్నికలలో కమ్యూనిస్టుపార్టీ 17 స్థానాలకు అభ్యర్థులను నిలుపుతున్నది. 5స్థానాలకు ముఖ్యోణపు పోటీ, 12 స్థానాలకు ముఖాముఖి పోటీ జరిగేసూచనలున్నవి.

నిర్మల్ బస్తీ

నిర్మల్ పట్టణంలోని వివిధపార్టీలు ఈమున్సిపల్ కౌన్సిల్‌కుజరుగనున్న ఎన్నికలకై ప్రచారాన్ని ప్రారంభించినవి. మున్సిపల్ కౌన్సిల్‌కు వున్న 17 స్థానాలకు 54గురు అభ్యర్థులు పోటీచేస్తున్నారు. కమ్యూనిస్టుపార్టీ మిగిలిన అభ్యుదయవర్గాలతో చెయ్యికలిపి పీపుల్సు ప్రోగ్రెసివ్ ఫ్రంట్‌ను యేర్పాటుచేసింది. ఈ సమాఖ్యకు చెందిన అభ్యర్థులు 16 స్థానాలకు పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్ అనుయాయులు 16మంది అభ్యర్థులను పోటీకి నిలిపారు. ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులుగా ఎన్నికలలో పోటీచేస్తున్నారు.

గ్రామ వార్తలు

శ్రీ ఆంజనేయ నాగేంద్ర ఆలయాల పునరుద్ధరణ

ఇబ్రాహింపట్టణం, ఏప్రిల్ 3

ఇబ్రాహింపటన్‌లో 26-3-61 ఆదివారం రోజున పైకమిటీ సర్వసభ్య సమావేశము జరిగినది ఈ సభకు గులాబ్‌చంద్ నేటుగారు అధ్యక్షత వహించారు. పైరెండు గుళ్ళపరిస్థితిని శ్రీశంకరప్పగారు, మరికొరె మల్లప్ప, కె. కోటప్ప, కె. వాసుదేవు, పి.భద్రప్ప, బి. బస్వరాజుగారలు సభకు తెలిపారు. తరువాత యీ దిగువ వారలను సభవారు పునరుద్ధరణ కమిటీకి ఏకగ్రీవముగా ఎన్నుకున్నారు.

అధ్యక్షులు కె మల్లప్ప, ఉపాధ్యక్షులుగులాబ్‌చంద్ నేటు, పి భద్రప్ప, కోశాధికారి కె. వాసుదేవు, కార్యదర్శి జి. వీరప్ప, సహాయ కార్యదర్శులు ఎస్. నర్సింహులు, గాండ్ల భద్రప్ప, కుప్పస్వామి సభ్యులు పల్లె లక్ష్మయ్య, ఆకరోటు నారాయణ, నెల్లి వీరప్ప, ఎ లక్ష్మయ్య పి లక్ష్మయ్య, ఎం దామోదర్, ఎం పాపయ్య, బి. వెంకటేశం, రామిని రత్నయ్య.

కానాయపల్లి పాఠశాల వార్షికోత్సవము

వనపర్తి, ఏప్రిల్ 3

కానాయపల్లి (వనపర్తితాలూకా) పాఠశాల వార్షికోత్సవము మార్చి 25 న జరిగినది ఉదయము 10 గంటలకు శ్రీ అనంతయ్య వస్తు ప్రదర్శనశాలకు ప్రారంభోత్సవము జరిపిరి. సాయంత్రం విద్యార్థుల ఆటలపోటీలు జరిగెను. రాత్రి 7 గంటలకు శ్రీ ముత్యాల్ రెడ్డి అధ్యక్షతకేటుఅధ్యక్షతన బహిరంగసభ జరిగెను ప్రధానోపాధ్యాయుడు శ్రీరామస్వామి వార్షిక నివేదిక వినిపించిరి. శ్రీ టి. కిషన్ సింగ్ మండల కాంగ్రెసు అధ్యక్షులు తదితర ప్రముఖులు శ్రీరామస్వామి గారి కృషిని ప్రశంసించిరి. తరువాత విద్యార్థులు "ధ్రువకుమార", "గయ్యాళి భార్య" అను నాటికలు ప్రదర్శించిరి. శ్రీరామస్వామిగారు ప్రదర్శించిన "గొల్లసుద్దులు" అను ప్రదర్శన వేనోళ్ళ స్తుతించదగినది. సుమారు వేయికిపైగా ప్రజలు కార్యక్రమమును, సాంస్కృతిక కార్యకలాపములను తిలకించిరి. తరువాత శ్రీ వెంకట్ రెడ్డిగారు విద్యార్థులకు బహుమతులు పంపిణీచేశారు.

శ్రీయుతులు కిష్టారెడ్డి, శంకర్ రెడ్డి, అనంతయ్య తదితరులు కార్యక్రమము జయప్రదముగా కొనసాగుటకు చిక్కిలి సహాయపడిరి. ఏకోపాధ్యాయ పాఠశాల ఐనను శ్రీ రామస్వామి పాఠశాలకై సలిపిన కృషి గణనీయమైనది.

కర్నూలు పట్టణ హోటల్ వర్కర్ల సర్వసభ్య సమావేశము

కర్నూలు, ఏప్రిల్ 3

కర్నూలు 26-3-61 తేదీన. పట్టణ హోటల్ పరివారాల సర్వసభ్యసమావేశము జిల్లా కాంగ్రెస్ కార్యాలయములో ప్రసిడెంట్ శ్రీ కె. లక్ష్మణ సింగు శాకూరుగారి అధ్యక్షతన రాత్రి 9గంటలకు జరిగినది. కార్మికులందరు పాల్గొన్నారు.

కార్యదర్శి శ్రీ పి. ఎస్. కృష్ణమూర్తిగారు వర్కర్సుయూనియన్ రిపోర్టును చదివి వినిపించినారు.

26-3-61 తేదీన అజంతాహోటల్ ముందర నిరాహారదీక్షను సాగించుకొనదలచుకున్న నిర్ణయమును ప్రసిడెంట్ శ్రీ కె లక్ష్మణసింగ్ శాకూరుగారి సలహాపైన విరమించుకొని వాయిదావేయబడినందుకు ఏకగ్రీవముగా ఆమోదించియున్నారు.

లేబరుఆఫీసు ప్రకారము కార్మికుల హక్కులురాబట్టుకొనుటకు ప్రొప్రయిటర్లతో సంప్రదించి శాంతియుతముగా సమస్యలు పరిష్కరించగలనని అధ్యక్షులవారు హామీయిచ్చినందుకు, కార్మికులు హర్షమును తెలిపుచున్నారు.

ప్రతిభహోటల్‌లో కార్మికుల సర్వీసు, జీతము, సంఖ్య వివరములన్నియు సేకరించుటకు కార్యదర్శిగారిని నియమించియున్నారు.

ఇప్పటి జనాభాప్రకారము కర్నూలుపట్టణము ఒక లక్షకుపైగా జనాభా కలిగియున్నది కాబట్టి 1962 సంవత్సరము నిర్ణయింపబడు కానన సభ్యత్వము జాతీయ ట్రేడ్ యూనియన్ అభ్యర్థికి కాంగ్రెసు సభ్యత్వము యివ్వవలయునని, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసుకమిటీని కోరుచూ తీర్మానించనైనది.

మెదక్‌లో స్వతంత్రపార్టీ కార్యాలయ ప్రారంభం

మెదక్, ఏప్రిల్ 3

మెదక్ జిల్లా స్వతంత్రపార్టీ కార్యాలయానికి శ్రీ గౌతు లచ్చన్న గత నెల 29 న ప్రారంభోత్సవం చేశారు. తర్వాత మెదక్ బస్‌స్టాండ్ వద్ద జరిగిన బహిరంగ సభకు శ్రీ రామచంద్రరావు దేశపాండె అధ్యక్షత వహించారు. శ్రీ గౌతు లచ్చన్న, మహబూబునగర్ తాలూకా యువజన కాంగ్రెస్

తాడిపర్తి, ఏప్రిల్ 3

మహబూబునగర్ తాలూకాలో గల తాడిపర్తిగ్రామములో శ్రీయుత బి. జంగయ్య తాలూకా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన బహిరంగసభ జరుపబడినది ప్రసీలాబాయి, అనిస్ బేగం, వందేమాతరం ప్రార్థన సలిపిరి. తరువాత స్వర్గీయ శ్రీ గోవిందవల్లభపంతు ఆత్మశాంతికొరకు ఒక నిమిషము నిలబడి మౌనముగా భగవంతుని ప్రార్థించిరి అనంతరము బహిరంగ సమావేశమును శ్రీయుత జి. వెంకట్ రావు జిల్లా యువజన కాంగ్రెస్ ప్రతినిధి ప్రారంభించిరి. కాంగ్రెస్ చరిత్రను మరియు యువజనకాంగ్రెస్ తాలూకా గ్రామాలలో చేస్తున్న కృషిని వివరిస్తూ యువజనులు యెక్కువ సంఖ్యలో యువజన కాంగ్రెస్‌లో చేరి దేశాభివృద్ధికి తోడ్పడాలని చెప్పిరి. శ్రీయుతులు సత్యనారాయణ, ఎ. రాంరావు మాధవస్వామి (సర్‌పంచు) మహ్మద్ యిసాకు పంచాయతి మెంబర్ గార్లు యువజన కాంగ్రెస్‌నుగురించి విపులముగా ఉపన్యసించిరి. తర్వాత సభాధ్యక్షులు ఉపన్యసిస్తూ యువజనకార్యకర్తలకర్తవ్యమునువివరించిరి వయోజనపాఠశాలలను గ్రంథాలయములను నడిపిస్తూ గ్రామాభివృద్ధిని నిర్మాణకార్యకలాపములల్లో పాల్గొనాలనిరి. పంచాయతి ఎన్నికలు గ్రామస్థాయిలో జరుగుచున్న అలజడిని ప్రజల దృష్టికి తెస్తూ ఎన్నికలు జరిగిన మరుసటిదినమేఅన్న దమ్ముల వలె కలసిమెలసి పురోభివృద్ధి కొరకుపాటుపడవలయునని కోరిరి. ఈ బహిరంగసభలో (700) వందలకు పైగా ప్రజలు పాల్గొనిరి. అనంతరం గ్రామ యానిటు కమిటీకిగాను ఎన్నికలు జరిగి ఈ క్రిందివారు ఏకగ్రీవంగా ఎన్నుకొనబడిరి. శ్రీ ఎ. రాంరావు చంద్రశేఖర్ గార్లు కార్యదర్శులుగాను కొత్త పోషయ్య మహ్మద్ యిసాక్ దర్శనము రంగయ్య, నాగయ్య, దర్శి యెంకటయ్య గార్లు సభ్యులుగా ఎన్నుకొనబడిరి.

సుల్తానాబాద్ గ్రామాలలో గృహనిర్మాణం

కరీంనగర్, ఏప్రిల్ 3

సుల్తానాబాద్ సమితి బ్లాక్‌కు చెందిన యీక్రింది 5 సమూహగ్రామాలు దుబ్బిపేట్, ఇతరాజ్‌పల్లి, భూపతిపూర్, బృహన్మియాపేట్, సుల్తాన్‌పూర్‌లలో 250 యిండ్లు నిర్మించడానికి ఒక లక్ష రూపాయలు మంజూరు చేయబడినవి. ఈ గృహనిర్మాణానికి సంబంధించిన పథకాన్ని ప్రభుత్వము ఆమోదించింది.

డా॥ బూర్గుల రామకృష్ణరావు

వారణాసి, ఏప్రిల్ 3

ఉత్తర ప్రదేశ్ గవర్నర్ డా॥ బూర్గుల రామకృష్ణారావు తీర్థయాత్రలు సేవిస్తూ అయోధ్య సందర్శించి హైదరాబాదునుంచి వారణాసికి చేరుకొన్నారు. అయోధ్య శ్రీరాజా రామచంద్రుని జన్మస్థలం. గవర్నర్ డా. రామకృష్ణరావు తమ గురుపాదులతో కలిసి సమీపంగా తీర్థయాత్రలకు బయలుదేరారు.

ఆయన సారనాథ్ అనే అంతర్జాతీయ అతిథిగృహంలో బసచేస్తున్నారు.

హరిజన నాయకుడు బాబయ్యకు శ్రద్ధాంజలి

హైద్రాబాద్, ఏప్రిల్ 3

శ్రీ ఎస్. ఆర్. బాబయ్య గారి మరణ దినము పాతమలక్‌పేట హరిజన వర్కర్లతరపున 24-3-61 సాయంత్రం శ్రీ జి మహేశ్వర్ గారి అధ్యక్షతన జరుపబడినది. ఇందు శ్రీ ఎస్. అడివయ్య శ్రీ గంగారాం, రాంచందర్ రావు గారలు స్వర్గీయులకు శ్రద్ధాంజలి అర్పించినారు.

ఘనపురం బ్లాకు సమితి

ఘనపురం, ఏప్రిల్ 3

ఘనపురం బ్లాకు సమితికి జరిగిన ఎన్నికలలో శ్రీ కిషన్ రావు గెలుపొందాడు. ఆయనతో శ్రీ రాఘవరావు ప్రత్యర్థిగా పోటీచేశారు.

పి. రాజగోపాల్ నాయుడు, ఇ. వి. పద్మనాభన్, అహ్మద్ మొహిద్దిన్, జి.ఎం. ఖాన్ లోడీ ప్రసంగించారు. శ్రీ దామోదరం వందన సమర్పణ చేశారు.

మెసర్స్ కల్వసూర్యనారాయణ

మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్

ఉస్మాన్‌గంజ్-హైద్రాబాదు

ఫోన్ నెం. 4412

హైద్రాబాద్, ఏప్రిల్ 3

(క్వింటల్ ధరలు)

జానకరాంలు	58-00 59-00
గర్కులు	50-00 58-00
పాలకుర్కులు	56-00 58-00
24 నంబర్లు	64-00 66-00
బంగారుతీగెలు	67-00 71-00
గుజ్జులు	58-00 60-00
గొట్టెబియ్యం	49-00 51-00
కుసుమబియ్యం	59-00 60-00
దొడ్డబియ్యం	53-00 54-00
సెంబర్లు	58-00 59-00
సాంబర్లు	67-00 70-00
కొత్తసాంబర్లు	62-00 66-00
సూకలు	31-00 40-00
వరంగల్ సాం. పా॥	74-50 75-00
బన్సి గోధుమలు	58-00 61-00
శర్బతి గోధుమలు	58-00 61-00
కుస్మలు	50-00 58-50
కందులు పెద్దవి	41-00 43-50
కందులు చిన్నవి	38-00 40-00
సుసుమలు	51-00 53-50
పెసలు	44-00 45-00
తెల్లం కొ॥	29-00 34-00
పెసర్లు కొ॥	54-00 56-00
తి కొన్నలు	86-00 89-00
న కొన్నలు	80-00 83-00
మిరపకాయలు	120-00 170-00
పసుపు	85-00 95-00
ఉల్లిగడ్డ కొ॥	10-00 12-50
చింతపండు కొ॥	64-00 80-00
నల్ల వులువలు	82-00 83-00
తెల్లనువ్వులు	145-00 170-00
నర్దలు	
పెద్ద కందిపప్పు	55-00 56-00
చిన్న కందిపప్పు	51-00 52-00
సెనగపప్పు	51-00 55-00
పెసరపప్పు	74-00 76-00
మినుపప్పు	72-00 74-00
ఆముదాలు	66-00 68-80
అంకపిండి	
ఇలాతిదాన చి॥ 18	84-00 88-00
యెర్ర నువ్వులు	
యెర్ర తొలి	
అల్లం	50-00 67-00
యెల్లిగడ్డ	35-00 50-00
పల్కునూనె	21-70 21-75
ధనియాలు	68-00 95-00

ఈ ప్రకారము యీ రోజు అయిన ధరలు ప్రాయించాము. గిట్టిన వారు కుంపవచ్చును; తెప్పించుకో వచ్చును.

నేడే చూడండి!

జీవితంలో పతనమైన వ్యక్తిని పెండ్లాడి అతనిని అమృతమయునిగా మార్చిన స్త్రీ మూర్తిగా కృష్ణకుమారిని చూడండి.

ప్రసాద్ ఆర్టు పిక్చర్సు:

భార్యా భర్తలు

దర్శకత్వం: పి త్య గా త్మ.

నాగేశ్వరరావు, కృష్ణకుమారి, రేలంగి, రమణారెడ్డి, సూర్యకాంతం, గిరిజ.

కమల్ రాజేశ్వర్

2-30, 6-00, 9-30 6-00, 9-30

—నవయుగ.

మా వద్ద దొరకు గ్రంథములు

విఖ్యాత కవీశ్వరుడు, రాజకీయవేత్త, భక్తాగ్రేసరుడు

శ్రీమాన్ ఆత్మకూరి గోవిందాచార్య విరచిత "గోవింద రామాయణము" నిర్వచనకావ్యము

ఎల్లరు చదివి ఆనందింపగల మృదు మధుర శైలి, భక్తిరసము

(1) గోవిందరామాయణము సీతాకళ్యాణము (బాలకాండ) (డెమ్మిసైజు 137 పేజీలు) } రూ. 3 మాత్రమే

(2) గోవిందరామాయణము సీతావియోగము (ఉత్తరకాండ) (డెమ్మిసైజు 129 పేజీలు) } రూ. 3 మాత్రమే

భవాని భట్టాచార్య విరచిత

(3) సోమెనీ హాంగర్సు - నవల (తెలుగు అనువాదము) డెమ్మిసైజు 311 పేజీలు (పోస్టేజి వేరే) } రూ. 2-00

చైతన్యవంతమైన మహాయుగంలో తెలుగువారి సాంఘిక జీవితానికి ప్రతిబింబం

శ్రీ పోరం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పబ్లిక్ వర్క్సు శాఖ
ఎలక్ట్రికల్ ఇంజనీరు (జనరల్) కార్యాలయం,
ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు.

టెండరు ప్రకటన

దిగువ తెలిపిన పనులకు సీలుచేసిన టెండర్లు స్వీకరించబడును. అవి తేది 1961 ఏప్రిల్ 5 నుండి ఏప్రిల్ 20 వ తేదీ సాయంత్రం 3 గంటల వరకు పాడి అంగీకరించబడింది.

పని పేరు	అంచనా మొత్తం	కంట్రాక్టు మొత్తం	డిపాజిటు చేయవలసిన మూలధనం
1. హైదరాబాదు లోని మల్లేపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ లో 500 కె. వి. ఎ. (250 వి రెండు) ట్రాన్సు ఫార్మర్ సబ్ స్టేషన్ సప్లయి చేసి స్థాపించుటకు	65310	58400	1885
2. హైదరాబాదు లోని ఉస్మానియా జనరల్ ఆసుపత్రి లో 250 కె. వి. ఎ ట్రాన్సు ఫార్మర్ సబ్ స్టేషన్ సప్లయి చేసి స్థాపించుటకు.	60,000	53850	1850
3. హైదరాబాదులో మాజీ రెసిడెన్సీ ప్రాంతంలో వైద్య కళాశాల భవనంలో 250 కె వి. ఎ. ట్రాన్సు ఫార్మర్ సబ్ స్టేషన్ సప్లయి చేసి స్థాపించుటకు.	65,000	62150	1555

షెడ్యూలు ఖరీదు రు. 10-00 (పది రూపాయలు) ఇరువైపు నయాపైసలు మాత్రము లు ప్రభుత్వ ట్రెజరీలో పి. డబ్ల్యు. రెమిటెన్సెస్ III జి. ఆర్. రిటర్న్ ఆన్ అకౌంట్ ఆఫ్ పబ్లిక్ వర్క్స్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ (జనరల్) ఆంధ్రప్రదేశ్ అనేదానికు అమ్మకపు చలానాను హైదరాబాదు లోని ఆంధ్ర ప్రదేశ్ ఎలక్ట్రికల్ ఇంజనీరు (జనరల్), పి. డబ్ల్యు. డి. కార్యాలయంలో కాళులుదేని టెండరు షెడ్యూళ్లు, కంట్రాక్టు పత్రములను తెలిపే పత్రములను పొందవచ్చు.

టెండరు షెడ్యూళ్లు ఏప్రిల్ 19 వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు అమ్మబడును.

ఎలక్ట్రికల్ ఇంజనీరు (జనరల్)
ఆంధ్రప్రదేశ్.

శుక్రవారం (7-4-61) సా॥ 2-30 గం॥
గొప్ప విడుదల

కా॥ అంజలీదేవి, నాగేశ్వరరావు, రేలంగి తదితరులు.

డైరెక్షన్: రామారావు సంగీతం: రాజేశ్వరరావు

సాగర్ హైదరాబాద్ అలంకార్ సికింద్రాబాద్

మరియు రామా- వరంగల్

(Trupix

కావలెను

ఈ పేపర్లో [illegible] నమ్మకమైన ఏజంట్లు కావలెను.

1. సూర్యాపేట - [illegible]
2. ఖమ్మం - [illegible]

వివరములకు రాసు [illegible]

మేనేజరు,
గోలకొండ పత్రిక,
హైదరాబాద్.

Edited Printed and Published by N. Narotham Reddy M.A. for the Goloconda Publication Ltd Coimbatore Printing Press Hyderabad A.P.

లేఖాభాష్యం

రాజకీయ బాధితుల ఇక్కట్లు

భారత జాతి స్వాతంత్ర్యపోరాటములో హైదరాబాదు వహించినపాత్ర అందరికీ తెలిసిందే. ఇందు ప్రత్యక్షముగా పాల్గొన్నవారిలో ఎంతోమంది పేద కుటుంబీకులు తమ జీవితాన్ని గూర్చి యోచించకుండా కార్యాపేక్షలంకుశపక్షములుకలిగివా లెక్కచేయకుండాదీక్షా కంకణమును విడవక తుదకు తమ కార్యమును సాధించిరి. కాని చేదట్టి వారిలో ఎందరో అన్నిటిని భరించి, అపహాయులై, నిరాశ్రయులై ఎన్ని ఇక్కట్టులకు లోనగుచున్నారో ఎట్లు తమ జీవితమును గడపుచున్నారో తెలుపుట సాధ్యముకాదు.

ఇట్టి రాజకీయ బాధితులందరికి భూములిప్తామని ప్రకటించగా వారందరు దరఖాస్తులు పెట్టుకొని, ప్రభుత్వము నిర్దేశించిన పత్రములన్నియు పూర్తి చేసి కూడా రెండు సంవత్సరాలైనది. ఈమధ్య ఎన్ని సారులు కార్యాలయాలకు తిరిగినా, అధికారులను దర్శించినా పని మాత్రము జరుగుట లేదు.

వర్షిత్వము అట్టివారిదొరకజాలినా నిర్ధనులని వారికి తగు వసతిని కల్పించుటకు బదులుగా, వారినే భూములున్నస్థలములను ప్రభుత్వము దృష్టికి తేవలయుననుటఅసమంజసము. ప్రయత్నము చేసి ఊర్లను తిరిగినా ఏ ఊరి పట్వారి కూడా అటి భూములను గూర్చి తెలువనందున ప్రభుత్వంవారు చేస్తామన్న సాయము, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వమునకుదరఖాస్తులు పెట్టుకొన్న వారిఆశలు అంతమై ఆలమటించిపోవుచున్నారు. కనుక ఆంధ్ర ప్రభుత్వము ఈవిషయములో శ్రద్ధ వహించి రాజకీయ బాధితులకు తగు సౌకర్యములు సాధ్యమయినంతత్వరగా కలుగువరకు నత్తనువులిచ్చి వారిని కాధరనుండి తప్పించవలెనని విన్నవి. ఇట్లు,

2-4-61
మజీదిబాగ్
హైదరాబాద్

పి. సిదమూర్తి.

ఆంధ్రప్రదేశ్ రాజకీయవృత్తి

సంఘ కార్యవర్గసమావేశం నిజాంద్రాబాదు కెయింట్ మేరీ కోడులోగల రాజాకరన్ దర్బారులో రేపు తేది గురువారం సాయంకాలం 5 గంటలకు జరుగుతుంది.

అందులో ఈవారు సంకర్షణ చెందుకొంటున్న సమస్యలు కల్పించుట ప్రధానముగా చర్చింపబడుతవి.

వెండి, బంగారుధరలు

సేము దాసరి రాములు గారి చంద్రయ్య సిద్దంబర్ బజారు ఫోన్ నెం 4890.

హైదరాబాద్, ఏప్రిల్ 3

బంగారం	140-00
ఆభరణములు	140-00
[illegible]	84-00
[illegible]	[illegible]
[illegible]	[illegible]

ప్రకటన

[illegible] హైదరాబాదులోని [illegible] సమీప్రపూర్ గ్రామము [illegible] మూడు బ్రాంచులు [illegible] 1961 [illegible] 1-10 రు. ఫ్లాటు, 188 [illegible] విస్తీర్ణముగల [illegible] 5/11 రు. ఫ్లాటు, మరియు 89 చ. గజ విస్తీర్ణముగల సెం. 50 రు. ఫ్లాటును- కొనుటకు వాక్సు యింటు [illegible] కె. సత్యనారాయణరావు గారి కొమారుడు రామమోహన్ రావు నిర్ణయించి ఒక ఒడంబడిక చేసికొనెను. సదరు ప్లాటుకు హద్దులు గూర్చి పాఠకులకు ఉత్తరము. [illegible] వి. హైదరాబాదు వి. రామేశ్వరరావు, మరియు [illegible] వెంకటరామయ్య గారి భవనములు సదరు ప్లాటు మీద ఎవరికి గాని ఏ విధ మైన హక్కు, కిస్తు, వారసత్వపు హక్కు, [illegible] గల యెడల అట్టి వారు ఈ నోటీసు వెలువడిన ఒక వారం రోజుల లోపల ఈ క్రింద [illegible] వారికి తెలుపవలెను. సదరు గడువు లోపల ఎవరి నుండి గాని ఎట్టి అభ్యంతరములు రానిచో మమున సదరు సంస్థలను వారాయింటు విక్రయ దస్తావేజు రద్దు చేయించుకొనును. గడువు దాటిన పిమ్మట ఎట్టి అభ్యంతరములు పనిచేయవు.

యస్. రామమోహన్ రావు,
(అడ్వకేటు)
బారాయిణగూడ,
హైదరాబాద్.

హైదరాబాద్
తేది, 8-4-1961.

చంద్రునిపుట్టు పూర్వోత్తరాలు-కొత్త సిద్ధాంతం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3

ప్రఖ్యాత ఎస్ట్రోఫిజిక్స్ శాస్త్రజ్ఞుడు ప్రొఫెసర్ నికోలా లోవెన్ చంద్రగ్రహం పుట్టుపూర్వోత్తరాలగూర్చి ఒక కొత్త సిద్ధాంతం ప్రతిపాదించారు. కొన్ని కోట్ల సంవత్సరాలక్రితం చంద్రుడు సౌరకుటుంబంలో ఒక ప్రత్యేక గ్రహమనీ, భూమి కక్ష్యకు దగ్గరగావుండే తన కక్ష్యలో పరిభ్రమించేదనీ ఈ సిద్ధాంతము తెలియజేస్తుంది. తరువాత చంద్రగ్రహంతో పరిక్షలంపై బ్రహ్మాండమైన అగ్నిపర్వత స్ఫోటనాలు ఫలితంగా భూమికి దైవసమయింది. ఈస్ఫోటనాలు చంద్రుని గమనంపై రాకెట్ లా పని చేశాయి. భూమియొక్క గురుత్వాకర్షణవల్ల చంద్రుడు దానికి ఉపగ్రహమయాడు.

ఆచార్య నికోలా లోవెన్ తన సిద్ధాంతాన్ని ఈవిధంగా వివరించారు.

చంద్రుడు భూమికి ఉపగ్రహమని మనకు తెలుసు. అయితే బృహస్పతి, కుజ గ్రహాలతో పోల్చితే, చంద్రుని పరార్థం (మాస్) చాలా ఎక్కువ. భూమి పరిభ్రమణ కాలంకంటే చంద్రుని పరిభ్రమణ కాలము చాలా ఎక్కువ. పైగా చంద్రుడు "నమ్మదానికి వీలులేని" ఉపగ్రహం. భూమి సూర్యునిచుట్టూ తిరగడం ఒక్కతడం మానివేస్తే చంద్రుడు తనచుట్టుకు తాను స్వతంత్రంగా సూర్యుని చుట్టూ తిరగడం ఆరంభిస్తాడు. చంద్రుని యొక్క యింకొక ప్రత్యేక లక్షణ మేమిటంటే, యితర ఉపగ్రహాలవలె కాకుండా దానికక్ష్యసూర్యునికి కాస్త కోణగా వుంది. తక్కిన గోళాలకివలెనే యింకొక వ్యత్యాసమేమిటంటేచంద్రగ్రహానికి పరిశలంలో అనేక పెద్దగోతులున్నాయి. అవి చంద్రగ్రహానికి ఇరుపార్శ్వాలలోమాఅగ్నిపర్వతస్ఫోటనాల సిద్ధాన్ని బలపరుస్తున్నాయి. 1958 నవంబరు 8 వతేదీన ఆల్బుకర్క్ లింలో అగ్ని పర్వత స్ఫోటనమును చూసినసోవియట్ శాస్త్రవేత్త ఎన్.ఎ. కోజిరోవ్ కూడా యీసిద్ధాంతాన్ని ధ్రువీకరించారు దీనంతటినిబట్టి మొదట్లో చంద్రుడు భూమితో సంబంధం లేకుండా వుండే గ్రహమని భావిస్తున్నాము."

ప్రకృతి ఒక రాకెట్ వలనవాన్ని కలిగించి చంద్రుడు భూమికి ఉపగ్రహమయేటట్లు చేసిందని ఆచార్యనికోలా లోవెన్ అభిప్రాయం.

జలాల్‌పూర్‌లో గ్రామసహాయక కిసాన్ శిబిరం

బాన్స్‌వాడ, ఏప్రిల్ 3

బాన్స్‌వాడ బ్లాక్ పంచాయతీ సమితి తెలిసిన జలాల్‌పూర్ గ్రామములో వ్యవసాయ విషయాలలో కిసాన్ యువజనులకు గ్రామసహాయకుల కిసాన్ శిబిరము గత నెల 27 నుంచి 29 వరకు నిర్వహించబడింది. 7 గ్రామాలకు చెందిన 55 సహాయకులు కిసానికి హాజరైనారు.

సమితి అధ్యక్షులు శ్రీ వార్ల కిష్టయ్యగారు మొదటి రోజున శిబిరాన్ని ప్రారంభించారు. ఆయన యీ కార్యక్రమములో తేసిన ప్రసంగములో గ్రామాస్వామ్య విశేషాభివృద్ధి గురించి వివరించి గ్రామాభివృద్ధి విషయములో సమితి సభ్యులు యువకులు గ్రామాలలోని పెద్దలు శ్రద్ధతీసుకోవాలని సలహా యిచ్చారు.

వైద్య శాఖాధికారి, డా. ప్రభాకర రావు ప్రైమరీ హెల్తు సెంటర్, కాపు విస్తరణాధికారులు ఆరోగ్యపరిశుభ్రతవిధుల అమలుజరుగుగురించి, వివిధ రంగాలలో అమలుజరుపుట రూపొందించవలసి సమితి కార్యక్రమం గురించి కిసాన్ పొందుతున్నవారికివివరించారు. గ్రామాభివృద్ధి పథకాలు ఫలించడానికి కిసాన్ పొందినవారు సహకరించాలని వారు హితవు చెప్పారు.

శిబిరంలో కిసాన్ పొందినవారికి 55 హుండీపెట్టెలు, పట్టీపెట్టెలు అందచేయబడినవి.

సర్పంచ్ మునగాల బలరాం, జలాల్‌పూర్ యూత్ క్లబ్ తదితరులు శిబిరం నిర్విఘ్నంగా నిర్వహించడానికి తోడ్పడ్డారు. శిబిరం జరిగిన రోజులలో సాంస్కృతిక ప్రదర్శనలు జేర్పాటు చేయబడినవి.

నిజాంబాద్ వస్త్రవ్యాపారస్తుల సంఘం

గత నెల 30వ తేదీ గురువారము నాడు నిజాంబాద్ క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ వారి అసాధారణ సర్వసభ్య సమావేశము సంఘభవనములో జరిగినది. సుమారు 90మంది సభ్యులు పాల్గొన్నారు అరువుఅమ్మకములపై పన్నుపెంచుటయవలయునని 21-12-60 తేదీన జరిగిన తీర్మానమును ఖచ్చితముగా అమలుజరుపుటకే పక్షగ్రహముగా నిర్ణయించుకున్నారు. ఈ సమావేశమునకు అధ్యక్షతవహించిన శ్రీ సోమా వెంకటేశ్వరరావుగారు మాట్లాడుచూ వ్యాపారస్తులకు కల్గుచున్న యిబ్బందులను ఎదుర్కొని వ్యాపారాభివృద్ధి కావించుటకై వర్తకులందరును సమైక్యంగా కృషిచేయాలని ఉద్బోధించారు.

మేడ్చల్ సమితిబ్లాక్ లెక్కలు

అకస్మాత్తుగ తనిఖీ

హైదరాబాదు, ఏప్రిల్ 3

కొన్ని నెలలుగా మేడ్చల్ బ్లాక్ లెక్కలలో తీవ్రమైన అక్రమాలు ఉన్నవని స్థానిక పౌరులు చెలిగ్రాములు ఇస్తూవచ్చారని దాని పై సమితి అధ్యక్షుడు శ్రీ లింగయ్య జిల్లా పరిషత్తుకు దర్యాప్తు కొరకు నివేదికను సమర్పించగా మార్చి 31, ఏప్రిల్ 1 తేదీలలో స్థానికస్వపరిపాలనా శాఖ ఆడిట్ సిబ్బంది అకస్మాత్తుగ బ్లాక్ లెక్కలను తనిఖీ చేసిందనీ తెలుస్తున్నది. తనిఖీ ఫలితముగా, సుమారు 80,000 రూపాయలకు అర్థరు యివ్వబడిన పాఠశాలల ఫర్నీచర్ వగైరా స్టాకులో లేదనీ కిర్దీ ప్రకారము రకం తక్కువగానున్నదనీ, జిల్లా పరిషత్తు మంజూరు చేయవలసిన మొత్తాలను సమితియే అక్రమంగా మంజూరు చేసినదనీ లోపములు వెల్లడి అయినట్లు కూడా తెలియుచున్నది. సమితి అధ్యక్షులచే సీలుచేయబడిన రికార్డుల అకౌంట్ బుకు, డి. డి. ఓ సిబ్బంది తెరచి కిర్దీ మరియు స్టాక్ పుస్తకములలో మార్పులు చేయబడినట్లు అలోచనచేయబడింది కూడా.

(ఉ. వి.)

న్యూనతాభావం వదిలి వేయాలి

హరిజనులు, ఆదివాసులకు కేంద్ర హోంమంత్రి హితవు

రాయపూర్, ఏప్రిల్ 3

తమలో ఏర్పడిన న్యూనతాభావం ఉంటే దాన్ని వదిలివేసి జాతీయులుగా కూడా దానికక్ష్యసూర్యునికి కాస్త కోణగా వుంది. తక్కిన గోళాలకివలెనే యింకొక వ్యత్యాసమేమిటంటేచంద్రగ్రహానికి పరిశలంలో అనేక పెద్దగోతులున్నాయి. అవి చంద్రగ్రహానికి ఇరుపార్శ్వాలలోమాఅగ్నిపర్వతస్ఫోటనాల సిద్ధాన్ని బలపరుస్తున్నాయి. 1958 నవంబరు 8 వతేదీన ఆల్బుకర్క్ లింలో అగ్ని పర్వత స్ఫోటనమును చూసినసోవియట్ శాస్త్రవేత్త ఎన్.ఎ. కోజిరోవ్ కూడా యీసిద్ధాంతాన్ని ధ్రువీకరించారు దీనంతటినిబట్టి మొదట్లో చంద్రుడు భూమితో సంబంధం లేకుండా వుండే గ్రహమని భావిస్తున్నాము."

ప్రకృతి ఒక రాకెట్ వలనవాన్ని కలిగించి చంద్రుడు భూమికి ఉపగ్రహమయేటట్లు చేసిందని ఆచార్యనికోలా లోవెన్ అభిప్రాయం.

జలాల్‌పూర్‌లో గ్రామసహాయక కిసాన్ శిబిరం

బాన్స్‌వాడ, ఏప్రిల్ 3

బాన్స్‌వాడ బ్లాక్ పంచాయతీ సమితి తెలిసిన జలాల్‌పూర్ గ్రామములో వ్యవసాయ విషయాలలో కిసాన్ యువజనులకు గ్రామసహాయకుల కిసాన్ శిబిరము గత నెల 27 నుంచి 29 వరకు నిర్వహించబడింది. 7 గ్రామాలకు చెందిన 55 సహాయకులు కిసానికి హాజరైనారు.

సమితి అధ్యక్షులు శ్రీ వార్ల కిష్టయ్యగారు మొదటి రోజున శిబిరాన్ని ప్రారంభించారు. ఆయన యీ కార్యక్రమములో తేసిన ప్రసంగములో గ్రామాస్వామ్య విశేషాభివృద్ధి గురించి వివరించి గ్రామాభివృద్ధి విషయములో సమితి సభ్యులు యువకులు గ్రామాలలోని పెద్దలు శ్రద్ధతీసుకోవాలని సలహా యిచ్చారు.

వైద్య శాఖాధికారి, డా. ప్రభాకర రావు ప్రైమరీ హెల్తు సెంటర్, కాపు విస్తరణాధికారులు ఆరోగ్యపరిశుభ్రతవిధుల అమలుజరుగుగురించి, వివిధ రంగాలలో అమలుజరుపుట రూపొందించవలసి సమితి కార్యక్రమం గురించి కిసాన్ పొందుతున్నవారికివివరించారు. గ్రామాభివృద్ధి పథకాలు ఫలించడానికి కిసాన్ పొందినవారు సహకరించాలని వారు హితవు చెప్పారు.

శిబిరంలో కిసాన్ పొందినవారికి 55 హుండీపెట్టెలు, పట్టీపెట్టెలు అందచేయబడినవి.

సర్పంచ్ మునగాల బలరాం, జలాల్‌పూర్ యూత్ క్లబ్ తదితరులు శిబిరం నిర్విఘ్నంగా నిర్వహించడానికి తోడ్పడ్డారు. శిబిరం జరిగిన రోజులలో సాంస్కృతిక ప్రదర్శనలు జేర్పాటు చేయబడినవి.

నిజాంబాద్ వస్త్రవ్యాపారస్తుల సంఘం

గత నెల 30వ తేదీ గురువారము నాడు నిజాంబాద్ క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ వారి అసాధారణ సర్వసభ్య సమావేశము సంఘభవనములో జరిగినది. సుమారు 90మంది సభ్యులు పాల్గొన్నారు అరువుఅమ్మకములపై పన్నుపెంచుటయవలయునని 21-12-60 తేదీన జరిగిన తీర్మానమును ఖచ్చితముగా అమలుజరుపుటకే పక్షగ్రహముగా నిర్ణయించుకున్నారు. ఈ సమావేశమునకు అధ్యక్షతవహించిన శ్రీ సోమా వెంకటేశ్వరరావుగారు మాట్లాడుచూ వ్యాపారస్తులకు కల్గుచున్న యిబ్బందులను ఎదుర్కొని వ్యాపారాభివృద్ధి కావించుటకై వర్తకులందరును సమైక్యంగా కృషిచేయాలని ఉద్బోధించారు.

నగర వార్తలు

ఉపాధ్యాయ కళా కేంద్రము

టీచర్సు రిక్రియేషన్ క్లబ్ ప్రభుత్వోన్నత పాఠశాల పీకాఫలమండి ప్రారంభోత్సవ సందర్భమున "కూలి పిల్ల" అనే నాటకము ప్రదర్శింపబడినది. పైనాటకములో పాల్గొన్నవారు శ్రీ రంగయ్యగారు, శ్రీ దక్షిణామూర్తిగారు శ్రీ పి. శ్రీ రాములుగారు శ్రీ యస్.బి. జవార్దన్ గారు, కుమారి లతగారు మరియు శ్రీ కె. నారాయణరాజుగారు, అధ్యక్షతలో ఉపన్యాసము శ్రీ జి. నారాయణరెడ్డిగారు ప్రదానోపాధ్యాయులు నటకులు వారి వారి పాత్రం కడుదాకచక్యముతో నటించిరి. ఇంకను పైకేంద్రమును అభివృద్ధిలోనికి తీసుకరమ్మని కోరారు. మన యొక్క సంస్కృతిని చాలా అభివృద్ధికి తీసుకొని రావాలని వారు అన్నారు. ఈనాటకములో మొదటి బహుమతి శ్రీ కె. నారాయణరాజుగారికి రెండవ బహుమతి, శ్రీ యస్. జవార్దన్ గారికి మూడవబహుమతిని, కుమారి లతగారికిని పంచి వారిని అభినందించారు.

అమ్జద్ హైదరాబాదీ మృతికి సంతాపం

ప్రఖ్యాత ఉర్దూకవి హజ్రత్ అమ్జద్ హైదరాబాదీ మృతికి సంతాపం తెలుపుతూ జరిగిన సమావేశంలో అఖిల భారత మజ్లిస్ తామీరె మిల్లత్ సభ్యులు ప్రతాపంతాపని సమర్పించారు. ఇందు ఆమోదింపబడిన తీర్మానంలో కవి ప్రతిభను ప్రశంసిస్తూ సభ్యులు ఆయనకు తోడోర్లు అర్పించారు.

జాతీయ సమైక్యతకు ప్రణాళిక

శ్రీ మన్నారాయణ సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3

ప్లానింగు కమిషను సభ్యులు శ్రీ మన్నారాయణ యీరోజు న్యూఢిల్లీలో ప్రాంతీయ కిసాన్ వ్యవస్థాపకులు, భారత యువక సమాజ కార్యకర్తలు అఖిల భారత తర్కాలోచనా ప్రారంభిస్తూ, జాతీయ సమైక్యతను పెంపొందించడానికి అయిదు అంశాలతో కూడిన ప్రణాళిక పొకటాన్ని ప్రతిపాదించారు. ఆయన పథకంలోని అంశాలు ఇవి:-

1. ప్రతి యువకుడు జాతీయ భాషలో ప్రావీణ్యాన్ని సంపాదించడానికి కృషి చేయాలి.

2. విద్యార్థులు తమ మాతృభాషకు తోడు కనీసం మరో ఆధునిక భారతీయ భాషను ముఖ్యంగా ఒక దాక్షిణాత్య భాషను నేర్చుకోవాలి.

3. దేశంలోని వివిధ ప్రాంతాల మధ్య సాంస్కృతిక సంబంధాలను పెంపొందించడానికి యువజన సంస్థలు అంతరాష్ట్రీయపర్యటనలు ఏర్పాటు చేయాలి.

కులాలపేరిట మతాల పేరిట ఏర్పాటయిన విద్యా సంస్థలను విద్యార్థులు బహిష్కరించాలి.

5. మత సామరస్యాన్ని పెంపొందించుటయేకాక, వివిధ మతాలలోని సారాన్ని తమ జీవితాలను తీసుకునేందుకు సమష్టి అధ్యయన బృందాలను ఏర్పాటు చేయాలి.

భారతదేశంలో ఐక్యతను సాధించినవే పెద్దవత్తున ఆర్థిక ప్రణాళికలను నిర్వహించడం కూడా అసంభవం కాగలదని శ్రీ శ్రీ మన్నారాయణ అన్నారు.

మతం, కులం, భాష ఇవి అన్నీ దేశ విచ్ఛిత్తికి దారితీస్తున్నాయని భారతమాత సమైక్యతనూ, గాంధీజీ బోధించిన సర్వమత సమభావాన్ని దృష్టిలో పెట్టుకుంటే, ఇవేవీ విభేదాలకు కారణం కావనవసరం లేదని అన్నారు.

సింగరేణి బొగ్గుగనుల్లో ఉత్పత్తి

లక్ష్యాన్ని అధిగమించినట్లుప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3

జాతీయ బొగ్గుగనుల అభివృద్ధిసంస్థ అధ్యక్షుడు బొగ్గుగనులు 1961 మార్చిలో 1,292,026 టన్నుల బొగ్గు ఉత్పత్తి చేశాయని ఇక్కడ తెలియచేసింది. పాలుపరి ఉత్పత్తి రేటు 155.8 లక్షల టన్నులు.

ద్వితీయప్రణాళిక ఆఖరు హ్యేవాటికి ఉత్పత్తి రేటు 186 లక్షల టన్నులు వుండాలనిమాత్రమే లక్ష్యం నిర్దేశించబడింది.

ఆంధ్రప్రదేశ్‌లో సింగరేణి బొగ్గుగనులు లక్ష్యంగా నిర్దేశించబడిన 30 లక్షల టన్నుల ఉత్పత్తి రేటును ఇది వరకే పాటించాయి.

వర్కింగ్ వేట్ రంగంకూడా పాలుపు 4.5 కోట్లటన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలన్న లక్ష్యం సాధించాయి.

సోవియట్ శాస్త్రజ్ఞులు మార్చి 9 వ తేదీన పడుతున్నఅయస్కాంత అనుగ్రహాలోడ! వెళ్లను భూమి చుట్టూ కక్ష్యలో! ఎగురవేశారు. ఈ స్పుత్నిక్‌లో పంపిన కెమ్నూస్కా అనే కుక్కను చిత్రంలో చూడవచ్చు

సెంట్రల్ రైల్వే

టెండర్ నోటీసు

1-6-61 నుండి 31-5-1962 వరకు దిగువ గుర్తించబడిన ప్రకారము క్రింది స్టేషనులవద్ద లొగుకు తీసుకొనిపోవుటను నిర్వహించుటకు డివిజనల్ సూపరింటెండెంట్, సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ వారికి లొగుకు సమలు కోరబడుచున్నవి.

(2) లొగుకు సీలు కవరులో వుంచి పైన "——— వద్ద లొగుకు తీసుకొనిపోవుటకు లొగుకు సమలు" అని పేర్కొని అట్టిని డివిజనల్ సూపరింటెండెంట్ సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్‌కు 29-4-1961 మధ్యాహ్నం 18-00 గం॥ వరకు అందునట్లు పంపవలెను.

(3) దిగువ సుదాహరించిన 5 వ పేరా ప్రకారం ప్రతి కంట్రాక్టుకు కోరబడిన డిపాజిట్ పైకం రు. 100/- ధరావతుగా దరఖాస్తు కాతు పే ఆఫీస్, సికింద్రాబాద్‌నందుగాని లేక ఏదేని సెంట్రల్ రైల్వే స్టేషనులోగాని చెల్లించి రసీదు పొంది అట్టి దానిని దరఖాస్తుతోటే అతనిరతుచు మరియు ఇన్‌కంటాక్స్ క్లియరెన్సు సర్టిఫికెట్‌మకూడా అతనిరచి పంపవలెను. దరఖాస్తుదారుని లొగుకు అంగీకరించేయెడల చెల్లించిన ధరావతు పైకం కంట్రాక్టర్ సెక్యూరిటీ డిపాజిట్ వద్దకు మార్చబడును. అట్టిదానిపై వడ్డీవుండదు.

(4) తక్కువ లేక ఏ లొగుకునూని అంగీకరించుటకు పాలకవర్గము బాధ్యత వహించదు.

(5) రెట్లు సీసుకో వెళ్ళవలసిన లొగుకు ప్రతి టన్నుయొక్క రేటు రూపాయలు, నయాపైసలలో పేర్కొనవలెను.

స్టేషన్	లొగుకు తీసుకొనిపోవుట నుండి	వరకు	తీసుకోవలసిన అంచనా దూరం	కోరబడిన డిపాజిట్ పైకం
చిత్తాపూర్	స్టేషన్	స్టీంవంపింగ్ ప్లాంట్	1½ మైళ్ళు	100-00
విశాఖాపాడ్	..	మూసీనది వంపింగ్ ప్లాంట్	1 మైలు	100-00
కీర్తి రోడ్	..	స్టీం వంపింగ్ ప్లాంట్	1 మైలు	100-00
మడ్‌ఖేడ్	..	..	1½ మైళ్ళు	100-00
కోల్‌గాచలం	..	..	1 మైలు	100-00
మరిర	..	..	1½ మైళ్ళు	100-00
చింతకాని	..	..	1½ మైళ్ళు	100-00

[illegible] పేర్కొనబడిన ప్రతి లొగుకుకు దరఖాస్తుఫారములు ప్రతి వారికి రు 1/- చెల్లించి [illegible] కాంట్రాక్టింగ్ ఆఫీసర్, కార్యాలయము నుండి [illegible] కోరినలో ఉ॥ 10-00 నుండి 18-00 గంటల మధ్య పొందవచ్చును.

(7) లొగుకు యీ కార్యాలయంలో 29-4-61 న సాయంత్రము 15-00 గం॥ తెరువబడును.

ఆంధ్రప్రదేశ్ జూడిషియల్ హైకోర్టు హైదరాబాద్

ఎ. ఆర్. సి 1518 ఆఫ్ 1960 లో ఎ. ఎం. సి. 7893 ఆఫ్ 1960

రామ్‌గోపాల్ రెడ్డి—వాది

మరియు

ఎస్. రామచేంద్రరావు-ప్రతివాదుల మధ్యన

ప్రకటనద్వారా ప్రతివాదికి పేరుగా నోటీసును గౌరవనీయ హైకోర్టు ఉత్తరువుల ప్రకారము పై నోటీసు విషయమునుగురించి ఇందు మూలమున ప్రతివాదికి తెలియజేయనైనది. కావున ప్రతివాది ఒకవారము రోజుల లోపు హైకోర్టులో హాజరుకావలెనని కోరబడుచున్నది. లేని యెడల ఇక ముందు ఎట్టినోటీసు యివ్వకుండా ఉత్తరువుల ప్రతిపత్తము పేర అమలుజరుపబడును.

ఎస్. కె. ఆచార్య,
పిటిషనర్ తరపు అడ్వొకేట్.

తేది: 8-4-61.

గోలకొండపత్రిక చందారేట్లు

సంవత్సరమునకు	...	రు 27/-
అర్ధ సంవత్సరమునకు	...	రు 14/-
మూడు నెలలకు	...	రు 7/-
ఒక పత్రిక వెల		7 నయా పైసలు

మూడు నెలలకు తక్కువకాలము చందా తీసుకొనబడదు.

మేనేజరు,
గోలకొండ పత్రిక.